ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాతవార్త
సోమవారం 27, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలి



మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ)

16లో...

## జూన్‌కల్లా సీతారామ లిఫ్ట్
# పూర్తికావాలి

- గండుగులపల్లి సమీక్షలో మాజీ మంత్రి తుమ్మల
- ఇరిగేషన్ సెక్రటరీ రజత్‌కుమార్‌కు ఫోన్
- రాజకీయ చర్చకు తెరలేపిన తుమ్మల సమీక్ష

అశ్వారావుపేట/దమ్మపేట,ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భూములకు సాగునీరందించే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులను సత్వరమే పూర్తి చేయాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గండుగలపల్లిలోని ఆయన స్వగృహంలో సీతారామ ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడారు. అదే విధంగా నీటి పారుదల శాఖ ప్రినిసపాల్ సెక్రటరీ రజత్ కుమార్, ఇరు జిల్లాల కలెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడారు.



2లో..

## నీళ్లిస్తేనే
# నిమ్మళపడతాను



2లో..


ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:

సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాలకు గోదావరి నీళ్లు అందించగలిగిన రోజునే తాను నిమ్మళపడతానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే వరకూ తన తపన తీరదని అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. న్యాయపరమైన, భూసేకరణ పరమైన సమస్యలతోనే సీతారామ ప్రాజెక్ట్ పనులు కాస్త మందగించాయని అన్నారు. ప్రాజెక్ట్‌కు అవసరమైన నిధులతో పాటు, న్యాయ, భూసేకరణ అంశాలపై ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలిపారు.

- చిన్న చిన్న సమస్యలే సీతారామకు అవరోధాలు
- వానలు పడేలోపే ఒరవడి పెంచే ప్రయత్నమిది
- జూన్‌నాటికి సత్తుపల్లికి గోదావరి నీళ్లు
- మరో రూ. 250 కోట్లతో సీతారామకు పూర్తి రూపం
- అందుకే అధికారులను పిలిచి మాట్లాడాను
- ప్రభాతవార్తతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## కస్టమర్స్ సర్వీస్ పాయింట్స్‌లలో
# కమిషన్ల దందా..

### వృద్ధుల ఆసరా ఫింఛన్‌లను మింగేస్తున్న క్యాష్ పాయింట్లు




16లో...

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త:

పేద గిరిజనుల అమాయకత్వాన్ని ఆదాయంగా మార్చుకుంటున్నారు. కస్టమర్ సర్వీస్ పాయింట్‌ల నిర్వాహకులు. బ్రాంచ్‌లు లేని ప్రాంతాల్లో ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేసేందుకు బ్యాంకులు ప్రైవేట్ కస్టమర్స్ సర్వీసు పాయింట్ ఏర్పాటు చేసింది.

- లబోదిబోమంటున్న బాధితులు
- చర్లలో ముప్పై మందికి పైగా బాధితులు
- పేదల సొమ్ముతో దర్జాగా దగా
- గిరిజనులకు భారంగా మారిన గిరి గిరి ఫైనాన్స్
- ఏజెన్సీలో అనుమతులు లేని వ్యాపారం

వివరాలు 2లో..



## బోర్డు తిప్పేస్తున్న
# చిట్టీ వ్యాపారులు

చర్ల, ప్రభాతవార్త :

ఆపదలో అవసరానికి అక్కరకు వస్తాయని పైసా పైసా కూడబెట్టుకుని సొమ్ము అనధికారంగా చిట్స్ నడిపే వ్యక్తుల దగ్గర పొదుపు చేస్తున్నారు. తీరా అవసరానికి డబ్బులు ఇవ్వాల్సిందిగా సంబంధిత వ్యక్తులను బాధితులు కోరగా .. ఇదే అదునుగా భావించి మొహం చాటేసి గట్టిగా అడిగిన వారిపై ఎదురు తిరుగుతుండడంతో చేసేది ఏమీ లేక అనేక మంది బాధితులు ఏమి చేయాలో పాలుపోక మానసికంగా కుంగిపోతున్నారు. కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు మనం తరుచూ చూస్తున్నాం. ఈజీ మనీకి ఆశపడిన చాలా మంది ప్రబుద్ధులు మధ్యతరగతి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఇటువంటి వ్యాపారాలకు తెర లేపి తీరా సంబంధించి వ్యక్తులకు డబ్బులు ఇవ్వాల్సిన తరుణంలో బోర్డు తిప్పేసి గట్టిన అడిగిన వారిపై మీ దగ్గర ఎటువంటి ఆధారాలు ఉన్నాయని, అసలు మా దగ్గర చిట్టీ వేశారన్న గ్యారంటీ ఏంటని ప్రశ్నించడంతో బిత్తరపోయి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# వచ్చే జూన్‌కల్లా సీతారామ లిఫ్ట్ పూర్తికావాలి

(మొదటి పేజీ తరువాయి..)

పనుల్లో భాగంగా ఎత్తిపోతల లిఫ్ట్‌లు పూర్తవుతున్నాయని కాని కాలువల పనులు ముందుకు సాగడం లేదని తుమ్మల గమనించారు. దీనిపై సంబంధిత అదికారులను ప్రశ్నించగా సత్తుపల్లి ట్రంక్‌లో యాతలకుంట సమీపంలో ఒక టెన్నల్ ఉందని అక్కడ భూ సేకరణ సమస్యల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు ఇచ్చి ఉన్నారని ఇక్కడ భూ సేకరణ జాప్యం వలన కాలువల పనులు జరగడం లేదని పేర్కొన్నారు. సమస్యపై జిల్లా కలెక్టర్‌లతో తుమ్మల మాట్లాడారు. సత్తుపల్లి మండలం యాతలకుంట, దమ్మపేట మండలం నాగుపల్లి వద్ద భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పరిహారం విషయంపై కోర్టులో సత్వరమే సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. సత్తుపల్లి ట్రంక్‌లో రూ.90కోట్లు ఖర్చు చేస్తే బేతుపల్లి చెరువుకు ముందుగా గోదావరి జలాలు ఇచ్చే అవకాశం ఉందని నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఇ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాగా ఈ సమావేశం కాస్తా రాజకీయ చర్చ వైపుగా వెళ్ళడం హాట్ టాపిక్కయి కూర్చుంది. దమ్మపేట కు చెందిన ఒక ప్రముఖులైతే నేరుగా రాష్ట్ర మంత్రి ఒకరికి ఈ విషయాన్ని ఆగమేఘాలమీద చేరవేశారు. ఆదివారం సాయంత్రం దాకా ఉభయ జిల్లాల బిఆర్‌ఎస్ సర్కిల్స్‌లో ఇదే చర్చ జరిగినట్లు తెలిసింది. ఇంత ప్రాధాన్యతగల ఈ అంశంలో మనం రెండు కోణాలను వెదుక్కోవచ్చు. మొదటిది రాజకీయం రెండోది సాంకేతిక అంశం. ముందుగా రాజకీయ కోణంలో చూద్దాం.

### తుమ్మలది "ఆదేశమా" లేక "ఆకాంక్ష" మాత్రమేనా ?

ఆదివారం నాటి గండుగులపల్లి సమీక్ష సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..,ఇరిగేషన్ అధికారులను "ఆదేశించారంటూ" వార్తలు వెలువడ్డాయి. ఖచ్చితంగా ఇది ఆదేశం కాకపోవచ్చు. ఎందుకంటే సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి టెంకాయ కొట్టిన నాటినుంచీ కూడా ఇందులో తుమ్మల ప్రమేయం ఉన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ని త్వరగా ప్రజలకు అందించాలనే ఆతృత, సదాశయంతో.,అసలు పనులు ఎంతవరకూ వచ్చాయో తెలుసుకుని, ఒకవేళ ఇందులో ఏదయినా ముఖ్యమంత్రి సాయం అవసరమైతే ఆస్థాయిలో ఫైళ్ళను కదిలిద్దామనే ఆలోచనతోనే కావచ్చు తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారనే వాదన ఆయన అనుచరులు కొందరినుంచి వ్యక్తమవుతున్నది. ఆయనకు ఈ రంగంలో అపార అనుభవం కూడా ఉన్నందున, ఇంజనీర్లతో కలిసి ప్రగతికి దారులు వెదకాలని ఆనుకోవడం తప్పెలా అవుతుందని వారంటున్నారు. సగటు పౌరుడెవరయినా ఆ పనిచేయవచ్చు. కాకపోతే "ఆదేశాలు" జారీ చేశారని వచ్చిన వార్తలే సమస్యను పుట్టిస్తున్నాయి. నిజంగా ఆయన ఆదేశించారా లేక ఆకాంక్షించారా అనేది సమావేశంలో ఉన్నవారికి మాత్రమే తెలుసు. వారెవరూ దీన్ని ధృవీకరించే అవకాశం లేదు. నిజంగా అలా జరిగి ఉంటే విమర్శకు అర్హమే కానీ, తుమ్మల అంతటివారికి ఈ విషయం తెలియదని ఎవరూ అనుకోలేము కదా. ఇక పోతే ఉన్నతస్థాయి ఇంజనీర్ల బృందమంతా ఏ హోదాలేని వ్యక్తి ఇంటికి ఎలా వెళతారంటూ వస్తున్న వార్తలకు ఆ ఇంజనీర్లే సమాధానం చెప్పాలి. ఇందులో ప్రొటోకాల్‌ని విస్మరించారా లేక.,ఓ మాజీ మంత్రి అందునా సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న వారు కాబట్టి.,తప్పులేదులే అనుకున్నారా అనేది ఎస్‌ఇ, ఈఈ లే శెలవివ్వాలి. ఇదిలా ఉంటే దమ్మపేటకు చెందిన ఓ ప్రముఖుడు ఒక మంత్రి వర్యులకు విషయాన్ని చెరవేశారు. "ఈయనెవరండీ, ఇలా అధికారిక సమీక్షలు పెట్టడానికి" అంటూ పెదవి విరవగా ఆ అమాత్యులు కూడా దీనికి వంతపాడారట. వీరివైపుగా ఆలోచిస్తే ఇదే నిజమే మరి. స్థానిక మంత్రి, ఎంఎల్‌ఎలు ఉండగా ఊరుకుంటారా మరీ. ఐతే తుమ్మల నాగేశ్వరరావు గురించి ఈ సందర్భంగా ఓ మాట చెప్పాలి. ఆయనకు అధికారం ఉన్నా లేకున్నా కూడా ప్రోగ్రస్‌లో ఉన్న అనేక ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్‌ల మీద మునుపు ఎన్నోసార్లు ఇలా ఆరా తీయడం మరచిపోరాదు. అంటే ఆయనకు సహజంగానే ప్రజాహిత కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉండటాన్ని ఆయన గురించి తెలిసిన వారందరికీ సుపరిచితమే. ఇక ఈ రాజకీయాలంటారా అన్ని కాలాల్లో ఉండేవే.

### సాంకేతిక కోణంలో చూస్తే :

వచ్చే జూన్‌కల్లా సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తికావాలని మాజీ మంత్రి తుమ్మల ఆదేశించారో.. ఆకాంక్షించారో తరువాత సంగతిగానీ, నిజంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో అది సాధ్యమేనా అనే ప్రశ్నకు సమాధానం మాత్రం దొరకదు. 327 కిలోమీటర్ల ఓపెన్ గ్రావిటీ కెనాల్, 3.85 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం వంటి ఆంశాల్లో ఇప్పటికే పేరుకుపోయి ఉన్న ప్రతిష్ఠంభనలు ఇంజనీర్లకు తెలియనివేమీ కాదు. అలానే 4వేల8వందల18 హెక్టార్ల ప్రైవేటు భూములను ఇందుకోసం సేకరించిపెట్టాల్సి ఉండగా, ఎన్ని హెక్టార్లకు ఇంకా భూసేకరణ తాలూకు పరిహారం చెల్లించాలో కూడా మళ్ళీ చెప్పక్కర్లేదు. అవార్డు పూర్తిచేసి, ఏరైతుల భూములైతే సేకరించినట్లు డిక్లేర్ చేశారో, ఆ భూవిస్తీర్ణాన్ని రెవెన్యూ రికార్డులనుంచి కూడా తొలగించేశారు తప్ప..,వారికి ఈరోజు దాకా నగదు పరిహారం ముట్టచెప్పలేదు. ఈ సమస్యల్లో అనేకం తెలంగాణా హైకోర్టుల్లో కూడా వ్యాజ్యాలుగా నలుగుతున్నాయి. ఫలానా రోజున మీ డబ్బులిస్తామని ఇరిగేషన్ వారు ధైర్యంగా చెప్పలేకపోతున్నారు. దీంతో ఈ సమస్యలున్న ప్రాంతాల్లో కాలువల తవ్వకాలకు విఘ్నాలు ఎదురయ్యాయి. అవి ఒక్క అడుగుకూడా ముందుకు పడటంలేదు. సంబంధిత అధికారులను అడిగితే సమాధానాలు స్పష్టంగా చెప్పట్లేదు. డబ్బుల్లేవని రాగానే వేస్తామని ఇలా అస్పష్టమైన హామీలు ఇస్తున్నారు. అసలు వాళ్ళకు తెలిస్తేకదా. దీనికితోడు ఇప్పటిదాకా పనిచేసిన వాటికే కనిష్ఠంగా రూ.500 కోట్లకు పైగా బిల్లుల బకాయిలున్నట్లు పేరు వెల్లడించేందుకు ఇష్టపడని కొందరు ఇంజనీర్లే చెబుతున్నారు. అవి క్లియర్ కావాలి. కొత్తగా పనులు ముందుకు వెళ్ళడానికి మళ్ళీ కొత్త ఎలొకేషన్స్ రావాలి. ఇవన్నీ రానున్న జూన్-జూలై నాటి సంగతి దేవుడెరుగు, ఈ ఏడాది చివరికయినా అవుతాయా అనేది మిలియన్‌డాలర్ల ప్రశ్నలే.

# నీళ్లిస్తేనే నిమ్మళపడతాను

(మొదటి పేజీ తరువాయి..)

ఉభయ జిల్లాల కలెక్టర్‌లతో పాటు సంబంధిత శాఖ కార్యదర్శి రజత్ కుమార్‌తో కూడా మాట్లాడి సీతారామకు అడ్డుగా ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి గాను ఒక అవగాహనకు వచ్చామన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాలకు గోదావరి నీళ్ల అందించగలిగిన రోజునే తాను నిమ్మళపడతానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే వరకూ తన తపన తీరదని అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. న్యాయపరమైన, భూసేకరణ పరమైన సమస్యలతోనే సీతారామ ప్రాజెక్ట్ పనులు కాస్త మందగించాయని అన్నారు. ప్రాజెక్ట్‌కు అవసరమైన నిధులతో పాటు, న్యాయ, భూసేకరణ అంశాలపై ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలిపారు. ఉభయ జిల్లాల కలెక్టర్‌లతో పాటు సంబంధిత శాఖ కార్యదర్శి రజత్‌కుమార్‌తో కూడా మాట్లాడి సీతారామకు అడ్డుగా ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి గాను ఒక అవగాహనకు వచ్చామన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పనులపై త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ రివ్యూ సమావేశం కూడా ఉండటంతో మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉన్నామన్నారు. వర్షాలు పడితే ప్రాజెక్ట్ పనులు సాగే అవకాశాలు లేకపోవడంతో జూన్ నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఏదేమైనప్పటికి జూన్ నెలాఖరు నాటికి సత్తుపల్లికి సీతారామ ద్వారా నీళ్లిచ్చి తీరడమే తమ ముందున్న లక్ష్యమని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు పెద్దగా నిధుల కొరత ఏమీ లేదని న్యాయ, భూసేకరణ సమస్యలను పరిష్కరించడంతో పాటు స్టక్చర్, క్రాసింగ్ రోడ్స్, యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. సత్తుపల్లికి నీళ్లు ఇవ్వడానికి రూ. 100 కోట్ల నిధులు అవసరం కాగా పాలేరుకు ఇవ్వడానికి మరో 150 కోట్లు అవసరమవుతాయని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పాలేరుకు కాళేశ్వరం జలాలు తీసుకొచ్చే అవకాశాలు కూడా ఉన్నప్పటికీ సత్తుపల్లికి మాత్రం సీతారామ ప్రాజెక్టే శ్రీరామ రక్ష అని అన్నారు.

## బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

**చిల్పూర్, ఫిబ్రవరి 26ప్రభాతవార్త :**

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 26నుంచి మార్చి 5వ తేదీ వరకు జరుగుతాయని ఈసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సావిత్రి శ్రీరంగాచార్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరా స్వామికి తోళక్కము వేదమంత్రాలతో అర్చకులు

**చిల్పూర్, ఫిబ్రవరి 26ప్రభాతవార్త :**

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా మొదటిరోజు ఆదివారం సాయంత్రం తోళక్కము వేదమంనరతాలతో అక్షకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, చిల్పూర్ గ్రామసర్పంచ్ యు.రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ పి.మహేందర్, ఎంపీపీ సరిత బాల రాజు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యు లు, వేదాంతం మురళీధర్ ఆచార్యులు, సముద్రాల కృష్ణమాచార్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బోర్డు తిప్పేస్తున్న చిట్టీ వ్యాపారులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్‌కు వెళ్ళిన సమయంలో కూడా అక్కడ సవాలక్ష ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఎటువంటి ఆధారం లేకపోతే తాము కూడా ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నారు. చట్ట ప్రకారం ఆధారాలు ఉంటేనే కేసు నమోదు చేసే ఆస్కారం ఉంటుందని పోలీసుల వాధన. అలా కాదని బాధితుల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినా మన చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంగా చేసుకున్న అక్రమ చిట్టీ వ్యాపారులు కోర్టులో సైతం నెగ్గుకొస్తున్నారు. దీంతో ఎందరో బాధితులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన గిరిజనేతర పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకున్న అనాధికారంగా చిట్టీలు, ఫైనాన్స్, గిరి గిరి (వారం వారం) ఫైనాన్స్ నడిపే వారి ఆగడాలను అంతేలేకుండా పోతుంది. ఏజెన్సీ ప్రత్యేక (గిరిజన) చట్టాలు అమలులో ఉండటంతో ఎటువంటి ఫైనాన్స్ వ్యాపారాలు సాగించాలన్నా ఇక్కడి చట్టాలు అడ్డు వస్తాయి. అక్రమ సంపాదనకు కాదేది అనర్హం అన్నదాంతో మైదాన ప్రాంతాలలో లైసెన్స్ తీసుకుని ఇక్కడ వ్యాపారాలు సాగిస్తుండగా ఎటువంటి అనుమతులు లేకుండా మరికొందరు వారం వారం ఫైనాన్స్, నెల ఫైనాన్స్ ఇలా డబ్బులు ఇచ్చి కొందరు వ్యాపారం సాగిస్తుండగా మరి కొందరు చిట్టీల పేరుతో ఈజీ మనీ వ్యాపారం చేస్తున్నారు. ఇటువంటి క్రమంలో ఫైనాన్స్ ఇచ్చిన వ్యక్తులకు కొందరు కుచ్చుటోపి పెడుతుండగా చిట్టీ వ్యాపారులుతమ దగ్గర చిట్టీ వేసిన వ్యక్తులకు పంగనామాలు పెడుతున్నారు. దీంతో ఎందరో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల చర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో బజ్జీల వ్యాపారం చేసే వ్యక్తికి స్థానిక ప్రజలు సుమారు రూ.50 లక్షల వరకు అప్పుగా ఇచ్చారు. ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చి ఎంతో నమ్మకంతో వ్యాపారం చేస్తున్న వ్యక్తి కావడంతో అందరూ ఆయన్ను నమ్మారు. సదరు వ్యాపారికి ఉన్న వ్యక్తిగత వ్యసనాల కారణంగా ప్రజల సొమ్ము మొత్తం వివిధ రూపాల్లో ఖర్చు చేసి ఉన్నట్లు ఉండి అర్ధరాత్రి ఉడాయించాడు. ఈ క్రమంలో బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళగా ఫలితం లేకుండా పోయింది. అప్పుగా ఇచ్చిన వ్యక్తుల దగ్గర ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో పోలీసులు ఆధారాలు లేకుండా ఏమిలేయలేమన్నారు. తాజాగా ఇటువంటి కేసు చర్ల మండల కేంద్రంలో వెలుగు చూసింది. పట్టణ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి పలువురి దగ్గర చిట్టీ రూపంలో సుమారు రూ.70లక్షలు వసూలు చేశాడని తీరా డబ్బులు ఇవ్వాలని బాధితులు అడగగా తన దగ్గర డబ్బులు లేవని నాకు కూడా చాలా మంది ఇవ్వాలని తెలపడంతో బాధితులు ఆందోళన చెందారు. అవసరానికి అక్కరకు వస్తాయని తినితినకుండా పొదుపు చేసిన సొమ్ము నమ్మకంగా ఇస్తే తీరా సొమ్ము అడగగా చేతులెత్తేయడంతో ఎటుపాలుపోని బాధితులు సంబంధిత వ్యక్తిన ఇస్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించడం సంచలనం కలిగింది. సుమారు 30 మంది బాధితులు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కొంతమంది బడా చోటా రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేసి సెటిల్మెంట్‌కు దందాకు తెరలేపినట్లు సమాచారం.

### -గిరి గిరి (వారం వారం) ఫైనాన్స్ ఆగడాలకు అంతేలేదు ..

మన్యం ప్రాంతంలో నివసించే గిరిజనుల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకున్న గిరి గిరి (వారం వారం) ఫైనాన్స్ ఆగడాలకు అంతేలేకుండా పోతుంది. ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చిన వ్యాపారులు చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో యద్దేశ్చగా వారం ఫైనాన్స్ వ్యాపారాలు సాగిస్తున్నారు. వీరు నిరుపేద గిరిజన గిరజనేతర ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అనధికారికంగా నూటికి రూ.10ల వడ్డీ వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా వ్యాపారాలు సాగిస్తున్న వ్యాపారుల వలన ఎందరో ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. తీసుకున్న అప్పుకు సరైన సమయంలో డబ్బులు కట్టకపోతే వడ్డీ మీద వడ్డీ వేసి (చక్ర వడ్డీ) వేసి ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ పేద ప్రజల ఇళ్ళు, ఒళ్ళు గుళ్ళ చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా నిబంధనలకు విరుద్ధంగా సాగిస్తున్న అక్రమ వ్యాపారంపై ఉన్నతాధికారులు స్పందించి అడ్డుకట్ట వేయకపోతే ఎందరో అమాయక ఆదివాసీ ప్రజలు మరింత నష్టపోయే అవకాశం

ఉందని, నిబంధనలకు వ్యతిరేకంగా ఆంధ్ర వ్యాపారులు సాగిస్తున్న అక్రమ వ్యాపారానికి కళ్ళెం వేయాలని ఏజెన్సీ ప్రజానీకం కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముదిగొండ, ప్రభాతవార్త :

భద్రాచలం నుండి భాణాపురం గ్రామానికి ద్విచక్ర వాహనంపై కుటుంబంతో వస్తున్న వ్యక్తి ఏన్కూరు సమీపంలో లారీని ఢీకొని మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన తమ్మారపు వేణు (31) 10 సంవత్సరాల నుండి బతుకుదెరువు కోసం భద్రాచలంలో చిన్న కిరాణాషాప్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. తమ్మారపు వేణుకు ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు తేజశ్రీ (13), చిన్న కూతురు రువిక్ష తన భార్యతో సహా నలుగురు ద్విచక్ర వాహనం సోమవారం వేణు తండ్రికి కళ్ళ ఆపరేషన్ చేయించడానికి భద్రాచం నుండి తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి



బాణాపురం వస్తుండగా మార్గ మధ్యలో ఏన్కూరు పోలీస్ స్టేషన్ సమీపంలో పాలవ్యానులు ఓవర్ టాక్ చేసే క్రమంలో ఎదురుగ వస్తున్న భారీ లారీని మధ్యలో ఢీకొనడంతో వేణు తలకు తీవ్ర గాయాలైయ్యాయి. తన పెద్దకూతరు తేజశ్రీ (13)కు కాలు విరగగా, చిన్న కూతురు రువిక్ష



(12), భార్యకు స్వల్పంగా గాయాలైయ్యాయి. ఘటన స్దలానికి చేరుకున్న పోలీసులు 108 సహాయంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించగా తమ్మారపు వేణు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిజెపి కార్నర్ మీటింగ్‌లకు ప్రజల నుండి అనూహ్య స్పందన

## బీజేపీ జాతీయ నాయకులు రవీందర్‌నాయక్

కామేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తధ్యమని బీజేపీ జాతీయ నాయకులు,మాజీ మంత్రి రవీందర్‌నాయక్ అన్నారు.కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో ఆదివారంమండల అధ్యక్షులు జర్పుల రామారావు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అని విమర్శించారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నడని అన్నారు.దళితబంధు, గిరిజన బందు చెప్పి మభ్యపెడుతున్నారని ఆ పధకాల వలన ఎవ్వరికి లబ్ధిచేకూరిందో చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమం ఒక్కడినే తెచ్చనని నే భ్రమలో ఉన్నాడని తెలిపారు.ఉద్యమంలో



1200మంది ప్రాణత్యాగం చేస్తే సిద్ధించిన తెలంగాణలో కెసిఆర్ కూతురు, కొడుకు, అల్లుడు, సంతోష్‌రావులకు లబ్ధిచేకూరిందన్నారు. బీజేపీ బలమైన పార్టీ అని ప్రధాని మోడీ పాలనలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ సారథ్యంలో కార్నర్ (గల్లీ) మీటింగులను 11వేల శక్తి కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించగా ఇప్పటి వరకు 9వేల మీటింగులను ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్రంలో నెలకొందన్నారు.గల్లీ మీటింగులు చాలా చిన్నవే... కానీ వాటి ప్రభావం చాలా ఎక్కువ గానే ఉంటుందన్నారు.సబ్ కా సాత్ సబ్ కా వికాష్ సబ్ కా విశ్వాస్ ప్రతి వ్యక్తికీ ఫలాలు అందాలని



రోజుకు 18గంటలు పని చేస్తున్న ప్రధాని మంత్రి గిరిజన ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీ పార్టీకే దక్కిందన్నారు.ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, గిరిజన మోర్చా ఐటీ సెల్ రాష్ట్ర నాయకులు బీపీ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జర్పుల రామారావు, రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, యువ మోర్చా మండల అధ్యక్షుడు జర్పుల కృష్ణ, మండల కార్యదర్శి ఆంగోత్ శోభన,జర్పుల శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఎంపి నామా, ఎమ్మెల్యే సండ్రల విస్తృత పర్యటన

## రూ. 3 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, భూమి పూజలు



సత్తుపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత,

ఖమ్మంపార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో ఆదివారం పట్టణంలోని 8 వార్డులలో కాలి నడకన సుడిగాలి పర్యటన చేశారు. 3,4,5,6 15,16,17,18 వార్డులలో రూ. 3 కోట్ల విలువైన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్బంగా వారికి ఆయా వార్డుల ప్రజలు మేళ తాళాలతో, కోలాటలు, నృత్యాలతో

పెద్ద ఎత్తున ముఖ్యంగా మహిళలు బ్రహ్మరథం పట్టారు. పై వార్డులలో సిసి రోడ్లు, డ్రైన్‌లు, బిటి రోడ్లు, నిర్మాణాల శంకుస్థాపనలకు వెళ్లిన వీరికి ప్రజలు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. 3వ వార్డులో రూ. 63 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిసి మరియు డ్రైన్‌లు, 4వ వార్డులో మసీదు రోడ్డులో రూ. 40 లక్షలతో చేపట్టిన సిసి మరియు డ్రైన్‌లు, 15వ వార్డులోని జూపల్లి కంటి ఆస్పత్రి, లలిత్ కుమార్ హాస్పిటల్ రోడ్డులో రూ. 70 లక్షలతో బిటి రోడ్ల నిర్మాణాలకు, 16 వ వార్డులో రూ. 36 లక్షలతో, 17వ వార్డులో 49 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణాలకు తదితర వార్డులలో ప్రారంభోత్సవాలు, భూమి పూజలను ఎంపి నామా, ఎమ్మెల్యే సండ్రల చేతుల మీదుగా చేశారు. పై ఎనిమిది వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలకు కాలినడనక పర్యటన చేసిన నాయకులకు ఆయా వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను

తెలుసుకున్నారు. వీరికి స్వాగతం పలికిన వారిలో ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్



చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కమిషనర్ కోడూరి సుజాత, మున్సిపల్ ఏఇ సురేష్, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య , ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, కౌన్సిలర్‌లు వీరపనేని రాధిక బాబి, గ్రాండ్ మౌలాలి, మేకల భవాని, మట్టా ప్రసాద్,భవాని, సూరిబాబు, డి. ప్రవీణ్, దూదిపాల రాంబాబు, ఎ. విజయలక్ష్మి, షేక్. చాంద్‌పాషా, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష,, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూసంపూడి నర్సింహారావు, నాయకులు వనమా వాసు, మాధురి మధు, దొడ్డా శంకర్‌రావు, సిఐ కరుణాకర్, ఎస్ఐ రాము, తదితర కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కవితా సంకలనంలో అన్నారుగూడెం విద్యార్థినుల ప్రతిభ



తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఖమ్మంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్నారుగూడెం విద్యార్థుల కథ, కవిత ప్రచురితం అయ్యాయని తెలుగు ఉపాధ్యాయురాలు యలగందుల సుచరిత తెలిపారు. కార్యక్రమానికి హాజరైన డిఇఒ సోమశేఖరశర్మ బాలకవులను, ఉపాధ్యాయులను అభినందించారు. జట్పీహెచ్ఎస్ అన్నారుగూడెంలో పదవ తరగతి చదువుతున్న వి. అంజలి రాసిన కామధేనువు కథ ఎంపిక కాబడింది. 9వ తరగతి చదువుతున్న కె. శృతి రాసిన గేయం సుగంధి అనేక కవితా సంకలనంలో ప్రచురించబడింది. ఖమ్మం జిల్లాలోని ప్రముఖ కవులు, పద్య కవయిత్రి అందరూ బాల కవులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు, బాలసాహితీవేత్త, పద్య కవయిత్రి యలగందుల సుచరితను అభినందించారు. జట్పీహెచ్ఎస్ అన్నారుగూడెం పాఠశాల హెచ్ఎం రమేష్, స్టాఫ్‌తో పాటు ఉపాధ్యాయుడు మాదినేని నరసింహారావు, మద్దినేని రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపిపి శంకుస్థాపన



తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని బాలపేట గ్రామంలో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టిన పాఠశాల ప్రహారిగోడ నిర్మాణానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సండ్ర పాఠశాల అభివృద్ధి కోసం రూ. 8 లక్షలు మంజూరు చేయించగా ఆ నిధులతో ప్రహరి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ఉత్తమ బోధన అందించడంలో భాగంగా పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు, మారెళ్ళ దేవేందర్, పులి కృష్ణయ్య, గుడ్ల వెంకటేశ్వరరావు, చిట్టెం నరసింహారావు, చిట్టెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి, ఎమ్మెల్యే



తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో నూతన వధూవరులను ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆశీర్వదించారు. అలాగే రామానుజవరం గ్రామంలో చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి, ఎంపిటిసిలు శీలం శివపార్వతి, రుద్రాక్ష బ్రహ్మం, టి.శివ, పులవాల కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## వైద్య విద్యార్థినీ ప్రీతిని ర్యాగింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:*



కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థినీ ప్రీతిని ర్యాగింగ్ చేసి మానసికంగా వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే ర్యాగింగ్ నిరోధక చట్టం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పీవీ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మహిళలు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఏ.మంగిలాల్, రమాదేవి, నాగమణి, కమల, వాణి, మోహన్, శివ, సతీష్ పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న పిట్టల కృష్ణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:*



ప్రజా ఉద్యమాల్లో కామ్రేడ్ పిట్టల కృష్ణ చురుకుగా పాల్గొన్నారని ఆయన మృతి తీరని లోటు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యలు అన్నారు. మణుగూరు మండల సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు అధ్యక్షతన ఆదివారం సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడుతూ కృష్ణ కుటుంబం సీపీఎం పార్టీలో, అనుబంధ సంఘాల్లో క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తొలుత పిట్టల కృష్ణ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి నాగేశ్వరరావు, లెనిన్ బాబు, టీవీఎంవీ ప్రసాద్, నర్సింహారావు, బొల్లం రాజు, పద్మ, నాగలక్ష్మీ, సత్యవతి, సాంబశివరావు, స్వరూప, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## జమా మసీదు మండల కమిటి ఎన్నిక

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*

అశ్వాపురం జమా మసీదు నూతన మండల కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.ఆదివారం మండల ముస్లిం సోదరులు జమా మసీదులో సమావేశమై నూతన కమిటి సభ్యులను ఎంపికచేశారు.గౌరవ అధ్యక్షులుగా షేక్ ఖాజా,అధ్యక్షులుగా షేక్ గంజీ షహిద్,ఉపాధ్యక్షులుగా ఎం.ఎ సమద్,ప్రధాన కార్యదర్శిగా షేక్ దర్బ్బు అలీ,సంయుక్త కార్యదర్శిగా షేక్ మునీర్,వెల్ఫేర్ సెక్రటరీగా షేక్ అబ్దుల్ అజీజ్,కోశాధికారిగా షేక్ అఫ్రోజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం బుర్ధారం శివారులోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సుమారు 220 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణ పనులకు సీఎంకేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కరకగూడెం మండలానికి కోట్లాది రూపాయలు నిదులను తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.గతంలో ఎన్నడూ లేని విదంగా అన్ని గ్రామాలకు రహదారులను నిర్మించుకోవడం జరిగిందన్నారు.ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో జీవోలు మంజూరు అవుతున్నాయని ఆయన గుర్తు చేశారు.మండల పరిదిలోని గ్రామాలలో కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను నిర్మించడం జరుగుతుంది అన్నారు.రైతులకు సాగు నీరు అందించే విదంగా అనేక ప్రాజెక్టులు నిర్మించుకోవడం జరుగుతుంది అన్నారు.విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అబివృద్ధి చేస్తున్నామన్నారు.ఇప్పటికే రైతులకు సాగునీరు అందించేవిదంగా చెక్ డ్యాంమ్‌లను నిర్మించుకోవండం జరిగిందన్నారు.గ్రామస్థాయిలో పార్టీ బలోపేతంతోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రతీ బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరిని తమపార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.అన్నివర్గాల సంక్షేమంకోసం ఎన్నో పతకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా సీఎం కేసీఆర్ నిలిచారన్నారు.రాబోయో రోజుల్లో ఇంకా మరెన్నో అబివృద్ది సంక్షేమ కార్యక్రమాలతో నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు.

## జ్వాలా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించకున్న ప్రభుత్వ విప్



*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగడెం మండలం సమత్ భట్టుపల్లి పంచాయితీ పరిధిలోని బుర్ధారం గుట్టపై కొలువుదీరిన శ్రీ సువర్ణగిరి జ్వాలా లక్ష్మీ నరసింహస్వామిని, నమ్మక్క, సారలమ్మ శివాలయంలో తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి అర్చకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజక ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,అదే విదంగా తెలంగాణ రాష్టం అబివృద్దికి అహర్నిశలు కష్టపడుతూ దేశంలోనే ఆదర్శరాష్ట్రంగా తీర్చిదిద్దిన ముఖ్య మంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండూ నూరేళ్ల జీవించాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ భివృద్ధిపై గ్రామస్తులతో చర్చించారు. కరకగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చితీరుతాం

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హామీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు హామీ ఇచ్చారు.ఆదివారం కరకగూడెం మండలం బుర్ధారంలోని శ్రీ జ్వాలా లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్లిన రేగా బూర్గపాడు అక్రిడేషన్ జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ..2022 న సీఎంఒ నుంచి కొత్తగూడెంలోని 143 సర్వే నెంబర్ భూమిలో జిల్లాలోని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల ప్రక్రియలో భాగంగా ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరారు.దీనికి స్పందించిన ఆయన తప్పకుండా జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని ఆయన అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి స్వంత ఇంటికల నెరవేరుతుందని ఆయన మామీ ఇచ్చారు.ఈ సందర్బంగా రేగా కాంతారావును జర్నలిస్టులు శాలువాతో పూలమాలతో సత్కరించారు. బూర్గం పాడు మండల అక్రిడేషన్ జర్నలిస్టులు తోకల మోహన్‌రావు,తాళ్ళూరి శ్రీహరిబాబు, కుందూరు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 5నుండి శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

*అశ్వాపురం,ఫిబ్రవరి26,ప్రభాతవార్త.*



మల్లెలమడుగులో వెలసిన భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 5నుండి12వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.5న ఉదయం 10.30గంటలకు రామానుజకూట ప్రతిష్టాపన,6న ఉదయం 10గంటలకు మహాకళ్యాణ మండప అగ్ని ప్రతిష్టాపన,(యాగశాల సంప్రోక్షణ)సాయంత్రం ఎదుర్కోలు,7వ తారీఖు ఉదయం 10.05గంటలకు ధ్వజసంభ ప్రతిష్టాపన,మధ్యాహ్నం ఒంటిగంటకు అభిజిత్ లగ్నములో స్వామివారి కళ్యాణం,అనంతరం అన్నదానకార్యక్రమం,8వ తారీఖు ఉదయం 6గంటల నుండి రథోత్సవం,సాయంత్రం బలిహరణ కార్యక్రమం,9వ తారీఖు ఉదయం 11గంటలకు సదస్యం,10వ తారీఖు సాయంత్రం 6గంటల నుండి స్వామివారి దీపోత్సవం, 11వ తారీఖు సాయంత్రం 6గంటల నుండి నాగవెల్లి, 12న ఉదయం వసంతోత్సవం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మండల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుపై స్కావెంజర్ దాడి

**- పోలీసులను ఆశ్రయించిన స్టాఫ్ నర్సు- స్కావెంజర్‌ను అదుపులోకి తీసుకున్న వన్‌టౌన్ పోలీసులు- స్కావెంజర్‌ను మందలించిన సీఎంవో**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*
డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్సుపై స్కావెంజర్ దాడి చేసిన సంఘటన కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... విచక్షణా జ్ఞానాన్ని మరిచి డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్సుపై స్కావెంజర్ దాడి చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న వరుణ్యకు అక్కడే పనిచేస్తున్న స్కావెంజర్ రాంబాబు మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆస్పత్రిలో వాడి పారేసిన సిరంజీలు తీసేసి శుభ్రం చేయాలని స్కావెంజర్ రాంబాబును స్టాఫ్ నర్సు చెప్పడంతో కొంత సమయం కావాలని తన ఇష్టం వచ్చినప్పుడే చేస్తానని మీరు ఎవరు చెప్పనవసరం లేదంటూ రాంబాబు స్టాఫ్ నర్సుపై దురుసగా ప్రవర్తించాడు. అంతేకాకుండా అక్కడ పనిచేస్తున్న స్టాఫ్ నర్సుపై దురుసగా ప్రవర్తించాడు. అంతేకాకుండా అక్కడ పనిచేస్తున్న స్టాఫ్ నర్సులపై కూడా అతను కోపగించుకుంటూ నేనింతే ఎవరి మాట వినను నేను ఇష్టం వచ్చినట్లు చేస్తాను. ఎవరికైనా చెప్పుకోండి నాకేం భయం లేదు అంటూ దురుసుగా ప్రవర్తించాడు.



అయితే అక్కడున్న స్టాఫ్ నర్సును ఎందుకు తిడుతున్నావని స్కావెంజర్ రాంబాబును హెచ్చరించినప్పటికీ అక్కడ నుంచి వెళ్లకపోగా అక్కడున్న వారిపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలను చూడకుండా మీదిమీదికి వచ్చాడు. దీంతో స్టాఫ్ నర్సు వరుణ్య అడ్డగించి ఏం కొడతావాలని సమాధానం చెప్పడంతో అక్కడ స్టాప్ నర్సు అందరూ చూస్తుండగానే రాంబాబు ఆస్టాఫ్ నర్సుపై చెయ్యి చేసుకున్నాడు. దీంతోస్టాఫ్ నర్సులందరూ ఆగ్రహంతో రాంబాబుపై చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. దీంతో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సీఎంవో అతన్ని పిలిచి మందలించాడు. అనంతరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సదరు స్టాఫ్‌నర్సు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి రాంబాబును అదుపులోకి తీసుకున్నారు.

**- పోలీసులను ఆశ్రయించిన స్టాఫ్ నర్సు**

నేను అనగా వరుణ్య. సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో స్టాఫ్ నరునసగా పనిచేస్తున్నాను. ఈ రోజు ఉదయం 6 గంటలకు నేను డ్యూటీ చేస్తుండగా మా ఆస్పత్రిలో స్కావెంజర్ పనిచేసే రాంబాబు అనే వ్యక్తి పేషెంట్ భోజనం కోసం ఉపయోగించే డైట్ ఫారం స్లిప్ రాసివ్వాలని అడిగాడు. ఆ సమయంలో నేను చిన్న బేబీకి న్యానులా పెట్టే పనిలో బిజీగా ఉన్నాను. కొంత సమయం ఆగమని చెప్పాను. మరలా వచ్చి తొందరగా రాసివ్వమని దుర్భాషలాడాడు. నన్ను తీవ్ర పదజాలంతో మాట్లాడాడు. నేను ఇదంతా మా డ్యూటీ ఇంచార్జి నిర్మల, సీనియర్ స్టాఫ్‌కి చెప్పాను. సిస్టర్ తనను పిలిపించి మాట్లాడగా సిస్టర్‌ను కూడా దుర్భాషలాడాడు. ఆస్పత్రిలో స్టాఫ్ ముందు నన్ను చెంపమీద పట్టుకొని కొట్టాడు. వేలు చూపించుకుంటూ పొడిచేసానత, చంపేస్తానని కత్తెర పట్టుకొని చూపిస్తూ బెదిరించాడు. కావున నా యందు దయ ఉంచి అతని మీద తగిన చర్యలు తీసుకోవాలని, నాకు న్యాయం చేయాలని మనవి అంటూ స్టాఫ్ నర్సు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

# ప్రజా ప్రతినిధులతో సున్నితంగా మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి

**- ఎంపీడీవో అనవసరంగా పెద్దది చేస్తున్నారు- జెడ్పీ సీఈవో విద్యాలత**

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:*
మండల అధికారులు ప్రజా ప్రతినిధులతో సున్నితంగా మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి. వారితో గౌరవ ప్రధంగా నడుచుకోవాలి. వారికి మర్యాద ఇవ్వాలి. ప్రోటోకాల్ తప్పకుండా పాటించాలి. గతంలో అన్ని మండలాల ఎంపీడీఓలకు కూడా చెప్పాం. ఎంపీడీవో కార్యాలయాల్లో స్పేస్ సరిపోకపోతే పక్కన ఎక్కడైనా ఏర్పాటు చేయించాలని. దానికి సంబంధించి నిధులను కూడా విడుదల చేస్తామని అన్నాం. జిల్లాలో ఇప్పటి వరకు అన్ని మండలాల్లో ప్రత్యేక ఛాంబర్లను ఏర్పాటు చేసేశారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోలకు కూడా చెప్పాం. ఎంపీడీవో కార్యాలయంలో స్పేస్ సరిపోదని, సిబ్బందికే ఇరుకుగా పనులు చేయాల్సి వస్తుందని అన్నారు. పక్కన ఏదైనా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎక్కడైనా ఏర్పాటు చేయాలని చెప్పాం. ఆర్థిక ఇబ్బందులు ఉంటే ఖచ్చితంగా మేం అందిస్తాం అని చెప్పాం. సరేనని అన్నారు. ఇంతదూరం వస్తుందని అనుకోలేదు. ఇన్నిరోజులు ఏర్పాటు చేసి ఉంటారనే అనుకున్నాం. కాంట్రావర్సీ చేసుకోవడం మంచిది కాదు. జెడ్పీటీసీకి కూర్చొని సమాధానం ఇవ్వకూడదు. మేం ఎప్పుడో చెప్పాం. కానీ ఇలా చేయడం సరికాదు. ఈ గొడవ జరగడానికి కారణం ఎంపీడీవోనే. ఏదో ఒకటి సర్దిచెప్పకుండా ప్రేక్షకపాత్ర వహించడం మంచిది కాదు. సర్వసభ్య రసాభాస కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది. ముందే జెడ్పీటీసీకి సర్దిచెప్తే బాగుండేది. నేను ఎంపీడీవోను పిలిపించి మాట్లాడతాను. ఈ విషయాన్ని జెడ్పీ చైర్మన్ దృష్టికి కూడా తీసుకెళ్తాను. జెడ్పీటీసీలు అడగటంలో తప్పు లేదు. జనరల్ బాడీ సమావేశంలో కూడా చైర్మన్ గారు మమ్మల్ని అడిగారు. కూర్చోవడానికి లేదని జెడ్పీటీసీలు ఇబ్బంది పడుతున్నారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోలకు చెప్పాం. జెడ్పీ నుంచి నిధులు ఇప్పిస్తాం. లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో అనవసరంగా గొడవ పెద్దది చేస్తున్నారు. ఉన్నదాన్ని పరిష్కరించుకోవాలి. ప్రజా ప్రతినిధులతో సున్నితంగా మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

*భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:*
మండలంలోని కనుముక్కల గ్రామంలో శ్రీ గోదా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 20వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వెంకటేశ్వర గోదా పద్మావతి కళ్యాణాన్ని కనుల పండుగల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పూలతో పందిరి వేసి వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన కళ్యాణోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి హాజరు కాగా ఈ సందర్భంగా బ్రహ్మణులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక



భావాలతోనే మానసకి ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు. గత 20 ఏళ్లుగా ఇంత పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్న కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఎంపీటీసీల పురం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ పాక నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, భువనగిరి నియోజకవర్గ ఆత్మ చైర్మన్ కందాల సుధాకర్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ జే.ముత్యాల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ మోసాలను ప్రజలకు వివరించాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*
దేశంలో ప్రదాని మోడీ నేతృత్వంలోని బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుంటే బిఆర్ఎస్ సర్కార్ పథకాల నిధులను సొంత నిధులుగా మార్చుకుని ప్రజలను మోసం చేస్తుందని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక 10వ వార్డులో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు శనివారం రాత్రి బూతు శక్తి కేంద్రం ప్రజాగోస బిజెపి బరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.




## 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్



*బోనకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*
బోనకల్ మండలం ఆళ్ళపాడు కేవీఎం జడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్‌ను హైస్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించేందుకు తగిన బాధ్యత తీసుకొని సరైన ఆహార నియమాల పాటించి వారిని ప్రోత్సహించి కొరాకుల వెంకయ్య, జడ్పీ స్కూల్ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను సర్పంచ్ మర్రి తిరుపతిరనావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడ ప్రాంగణాన్ని ప్రారంభించిన రమేష్



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడ ప్రాంగణాన్ని ఆదివారం సర్పంచ తిరుమల రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం క్రికెట క్రీడాకారుల కోసం సర్పంచ తిరుమల రమేష్ స్వంత నిధులతో క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ వీరవెల్లి శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు తొల్పునూరి సురేష్, మారపాక శంకర, మొగిలిపాక లక్ష్మిశంకర్, కెప్టెన్ మొగిలిపాక కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘాన్ని బలోపేతం చేయాలి



*మరిపెడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘాన్ని బలోపేతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పేరారం వీరస్వామి కోరారు. ఆదివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సంఘం సమావేశం నిర్వహించి ఎరుకల సంఘం మండలకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా కట్ట రవీందర్, ప్రధానకార్యదర్శి అంగడి రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ కుంభం ఉపేందర్, ఉపాధ్యక్షులుగా తీరం సురేష్, కోశాధికారిగా శ్రీరాముల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా పి.వీరన్న, శ్రీరాం గణేష్, ఎస్.వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాగం మల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్, జిల్ల




## రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్‌లో జిల్లాకు 14 పతకాలు

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగిన రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా అథ్లెట్లు 20 మంది పాల్గొని 14 పతకాలు సాధించారు. ఇందులో 9 బంగారు పతకాలు, 4 రజిత పతకాలు, 1 కాంస్య పతకం గెలుపొందారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహీధర్ తెలిపారు. పాల్వంచకు చెందిన అభినయ్ నాయక్ లాంగ్‌జంప్, 110 మీటర్ల హార్డిల్స్‌లో రెండు బంగారు పతకాలు, టేకుల పల్లికి చెందిన సిదినద వినయ్ హైజంప్‌లో బంగారు పతకం, కొత్తగూడెంకు చెందిన ఇందు 3కేలో బంగారు పతకం, సంగీత 5కేఎం వాకింగ్‌లో బంగారు పతకం, ఏ వందన డిస్కస్‌త్రోలో బంగారు పతకం, ఎం.అఖిల్ 3 కేఎం పరుగుపందెంలో బంగారు పతకం, వరుణ్ 400 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకాలు సాధించారు. వీరిని కోచ్‌లు నాగేందర్, జన్ను గిరిప్రసాద్, నరేష్, మల్లికార్జున్‌లను అసోసియేషన్ ప్రతినిధులు స్టాన్లీ జోన్స్, సారంగపాణి, గొట్టపు రాధాకృష్ణ, జీవీకే మనోహర్‌రావులు అభినందించారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



- పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

పాల్వంచ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టుల కోసం డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పాల్వంచ డీఏవీ స్కూల్‌లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యశోద ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన హెల్త్ క్యాంపులో 30 మంది వైద్యులు 50 మంది సహాయ సిబ్బంది పాల్గొని 2968 మందికి సేవలందించారు. వీరిలో 456 మందికి 2డీ ఎకో, 698 మందికి ఈసీజీ, 678 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతో పాటుగా 298 మందికి రిఫరెన్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో జర్నలిస్టులు 93 మంది కాగా 2893 మంది కేటీపీఎస్ ఉద్యోగులు, కారఇ్మకులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహణ సహకారం అందించిన హైదరాబాద్ యశోద ఆస్పత్రి యాజమాన్యానికి, హాజరైన సిబ్బందికి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇంటి ముందు ఉన్న బండేడ్లు మాయం

- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

చంద్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలో ఇంటి ముందున్న బండెడ్లు మాయమైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన గుండారపు నాగేశ్వరరావుకు చెందిన బండి ఎడ్లను రోజు మాదిరిగానే తన ఇంటి ముందు కట్టేసుకొని ఉన్న ఎడ్లను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తోలుకపోవడంతో తెల్లవారిన తర్వాత ఇంటి ముందున్న ఎడ్లు కనపడలేదు. దీంతో నాగేశ్వరరావు ఆందోళన చెందాడు. చుట్టూ పక్కల వారిని గ్రామంలో పలువురిని అడిగిన ప్రయోజనం లేకపోవడంతో నాగేశ్వరరావు ఆదివారం పోలీసులను ఆశ్రయించాడు. అనంతరం మీడియాకు తన గోడు వెళ్లబోసుకున్నాడు. వాటి మీదనే జీవనోపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నామని, ఎడ్లను దొంగలు తోలుకెళ్లడంతో జీవనోపాధి కోల్పోయానని కన్నీటి పర్యంతమయ్యాడు. తనకు ఇదనదరు కుమార్తెలు ఉండగా ఇద్దరుకు ఉన్నదంతా అమ్మి పెళ్లిళ్లు చేసి పంపించడంతో కుటుంబ పోషణ కోసం కూలీనాలి చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా తమ ఇదనదరు కూతుళ్ల జత ఎడ్లను కొనిపెట్టి గ్రామంలోనే రైతులకు అరక, 10 లే 20 బొచ్చెలు ఇసుక కావాల్సిన వారికి కిరాయిలకు తోలుతు వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నాడు. అలాంటి ఎడ్లను దొంగలు దొంగలించడంతో కుటుంబం బజారున పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని దొంగతనానికి గురైన బండి ఎడ్లను వెతికి అప్పగించాలని వేడుకున్నాడు. ఇదిలా ఉండగా రేపల్లెవాడ గ్రామపంచాయతీలో పదుల సంఖ్యలో బేరగాళ్లు చుట్టూ పక్కల మండలాల నుంచి పశువులు మేకలను క్రయవిక్రయాలు చేస్తూ కొత్తగూడెం, తిరువూరు పండితాపురం సంతల్లో అమ్ముతూ ఉంటారు. అందులోనే భాగంగా ప్రతీ శనివారం అదే గ్రామంలో నుంచి పలు వాహనాల్లో పశువులను, మేకలను తరలిస్తుంటారు. అలాంటిది శనివారం రాత్రి ఇంటి ముందున్న ఎండ్లను అపహరణకు గురికావడం చూస్తే ఖచ్చితంగా అదే గ్రామానికి చెందిన కొందరు ఉండి ఉంటారని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. అదే గ్రామంలో గతంలో పత్తి , మిర్చి, పశువులను దొంగిలించి పట్టుబడిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అలాంటి వాటిని కూడా గ్రామ పెద్దల సమక్షంలో జరిమానాలు విధించిన ఘటనలు ఉన్నాయి. చూడాలా మరి మన పోలీసులు దొంగలను పట్టుకొని నాగేశ్వరరావుకు న్యాయం చేస్తారని కోరుకుందాం... అలానే దొంగతనాలకు పాల్పడుతున్న వారిని కటకటాల పాలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కార్పోరేట్‌లో డబ్ల్యూపీఎస్ జీఏ వార్షికోత్సవం

కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో వార్షికోత్స వం అట్టహాసంగా నిర్వహించారు. అతిథులుగా జీఎం పర్సనల్ కే.బసవయ్య, జీఎం కుమార్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ... సింగరేని క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చి క్రీడల్లో కూడా అత్యున్నత స్థాయికి ఎదిగే విధంగా కార్యక్రమాలు చేపడుతుందని, అందుకు సహాయ సహకారాలు అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. జీఎం కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... ఆటలు వినోదం, ఆనందం అందిస్తుందని, ఆటలను ఆడుతున్నప్పుడు చింతలు, ఆందోళనలు మర్చిపోయి మనసుని మళ్లించేందుకు సహాయపడతాయని అన్నారు. జీఎం బసవయ్య మాట్లాడుతూ... కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్‌తో ఉత్పత్తి, రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు, కో ఆర్డినేటర్లు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందించారు. డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, సోమిరెడినడ, గట్టు స్వామి, సుందర్‌రాజు, ఎంసీ పాస్‌నెట్, మునీలా, కేఆర్‌ఎల్ రెడినడ, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మధ్యాహ్న భోజన సౌకర్యం ప్రారంభం

- లాంఛనంగా ప్రారంభించిన గడల శ్రీనివాసరావు

కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



కొత్తగూడెం పట్టణంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం గ్రంథాలయంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రూప్ అభ్యర్థుల కోసం మాక్ టెస్టు నిర్వహఙంచారు. గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు అధికారుల పర్యవేక్షణలో జరిగిన వంద ప్రశ్నల పరీక్షలో దాదాపు 200 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో గడల శ్రీనివాస రావు మాట్లాడుతూ... ఉచిత విద్య వైద్యం, ఉపాధఙ ఉజ్వల భవిష్యత్తు కోసం అనే నినాదంతో ఏర్పాటు చేసిన జీఎస్ఆర్ ట్రస్టు గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిందని, ఇందులో భాగంగానే విద్య సేవలో గ్రూప్ అభ్యర్థుల కోసం ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు మాక్ టెస్టు నిర్వహణ, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో గ్రూప్ అభ్యర్థుల కోసం ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఏర్పారటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ టీ అండ్ ఎస్ గ్రేడ్ డీ పోస్టులకు రాత పరీక్ష



**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ టీఅండ్ఎస్ గేడ్ డీ పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భరీనత చేసేందుకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. మొత్తం 7 పోస్టులకు 42 మంది ధరఖాస్తులు చేసుకోగా, 39 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించడం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం పర్సనల్ రిక్రూట్‌మెంట్ సెల్ కే.బసవయ్య, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు, డీజీఎం విజిలెన్స్ వీఎస్‌వీఎస్ఆర్ శాస్త్రీ లు పర్యవేక్షించారు. ఈ పరీక్ష ఫలితాలను సింగేణి వెబ్‌సైట్‌లో, సాయంత్రం హెడ్డాఫీస్ మెయిన్ గేట్ వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయడం జరుగుతుందని జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డీజీఎ ంపర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, డిప్యూటీ మేనేజర్ ఐటీ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, సీనియర్ పీవోలు సంతోష్‌కుమార్, పాషాలు పాల్గొన్నారు.






## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీ సోమవారం నాడు కొత్తగూడెం కలెక్టరేట్ సమీకృత అధికారుల సముదాయపు కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## త్రివేణి స్కౌట్స్ విద్యార్థుల ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:**



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ తరపున త్రివేణి స్కౌట్స్ విద్యార్థులు గౌతమ్, హర్షవర్ధన్, ధీరజ్‌గాంధీ, సిద్దు, నాగ సాత్విక్, కార్తీక్‌రెడ్డిలు తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు జరిగిన సర్టిఫికెట్ క్యాంపులో ప్రతిభ కనపర్చారు. క్యాంపు క్రాఫ్ట్, ఫస్ట్ ఎయిడ్, పెట్రోల్ పయినరింగ్, మ్యాపింగ్, క్యాంప్ ఫైర్, కుకింగ్, ఫ్లాగ్ ప్రొసిజర్, బీపీ సిక్స్, కలర్ పార్టీ, మార్చ్‌ఫాస్ట్ తదితర అంశాల్లో ఏ గ్రేడ్‌లో ఉత్తమ ప్రతిభను సాధించారని డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఆయనతో పాటు సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేస్, శ్రీనివాస్‌సింగ్‌లు విద్యార్థులతో పాటు మాస్టర్ రవికిరణ్‌చారీలను అభినందించారు.

## దుమ్ముగూడెం మండల యాదవ సంఘం కమిటీ ఎంపిక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో దుమ్ముగూడెం మండల యాదవ సంఘ సమావేశం కుమ్మరికుంట్ల సాంబ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం దుమ్ముగూడెం మండల నూతన యాదవ సంఘ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బొల్లి సత్యనారాయణ, కాశీబోయిన మోహన్‌రావులతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా జిల్లా యాదవ సంఘం నాయకులు వల్లే ఏకయ్య, కోదాడ శ్రీనివాసరావు, పాల్గొని నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యాదవ సంఘ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, యాదవ కుటుంబాల అభివృద్ధి కోసం యాదవుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి

**చంద్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:** చంద్రుగొండలో ఆదివారం సేవాలాల్ జయంతిని గిరిజన సంఘాలు, ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ... సేవాలాల్ జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ సందర్భంగా భోగ్‌బండారో కార్యక్రమం నిర్వహించారు. గిరిజన సంఘాల నాయకులు గుగులోత్ బాబు, మాలోత్ భోజ్యా నాయక్, ఇస్లావత్ వీరన్న, దశరత్ నాయక్, పంతులు నాయక్, రాజేష్ నాయక్, మోహన్ నాయక్, నీలవర్ణ, సేవియా, రంగా పాల్గొన్నారు.



## కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం

### -మేమున్నాం కమిటీ రూ.50 వేలు వితరణ


**చర్ల ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న మీసాల వరలక్ష్మి మనవడు మీసాల శివ అతిచిన్న వయస్సులో గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతున్నాడు. ఈ క్రమంలో ఆ బాలుడిని తిరుపతిలోని టిటిడి ఆసుపత్రి కిడ్నీ ట్రాన్స్‌ప్లెంటేషన్ ఆపరేషన్ చేయడానికి ఉదారత చూపారు. ఆపరేషన్ ఉచితంగా చేస్తున్నప్పడికి మెడిసిన్ ఇతర ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మేమున్నాం కమిటీ అధ్యక్షులు నీలి ప్రకాష దాతల సహకారంతో ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో బాలుడి ఆరోగ్యం పరిస్థితిని వివరిస్తూ సోషల్ మీడియా వేదికగా స్థానిక వాట్సప్ గ్రూప్లఓ పోస్టు చేసారు. బాలుగి విషయం తెలుసుకున్న స్థానిక పెద్దలు, యువత తమకు తోచిన సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. బాలుడి మెడిసిన్ ఖర్చులకు దాతల నుండి రూ.50వేలు పొగుచేసారు. వివిధ వర్గాల ప్రజల నుండి వచ్చిన సొమ్మును ఆదివారం మేమున్నాం కమిటీ సభ్యులు బాలుగి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శేశెట్టి సాంబశివరావు, దొడ్డి తాతారావు, ఈర్ని కృష్ణమోహన్, చింతా నాగబాబు, తాండవ రాయుడు, దొడ్డా ప్రభుదాస్, వలుస కాశీనాథం, లింగమూర్తి, ఇర్సవడ్ల రాము, దొడ్డి సూరిబాబు, బండారు భరణి తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల అండదండలతోనే వన్యప్రాణుల వేట

### - మండలంఓిల మాంస విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు

**చంద్రుగొండ, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:** చంద్రుగొండ మండలంలో అటవీ అధికారుల అండదండలతో వన్య ప్రాణుల వేట జరుగుతున్నట్లు వార్తలు వినబడుతున్నాయి. కంచె చేను మేస్తే కాపాడేది ఎవరు అన్నట్లుగా సాక్షాత్తు వన్యప్రాణులను కాపాడాల్సిన అటవీ అధికారులే వేటగాళ్లతో సై అంటూ అడవిలో ఉన్న వన్యప్రాణులను వేటాడుతున్నట్లు మండలంలో వార్తలు వినవస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం ఇదే మండలంలో విధులు నిర్వహిసూనత అడవులను ఇటు వన్య ప్రాణులను కాపాడుతూ తన ప్రాణాన్ని సైతం పోగొట్టుకున్న అటవీ అధికారి శ్రీనివాసరావు గురించి జిల్లాలోనే కాదు రాష్ట్ర యావత్తు అందరికీ తెలిసిన విషయమే అలాంటి మండలంలో ఇప్పుడు విధులు నిర్వహిసునతన్న




కొందరు అధికారులు వేటగాళ్లు ఇచ్చే మామూళ్లకు తల ఒగ్గి వారితో కుమ్మక్కై అడవిలో ఉన్న వన్యప్రాణులను గత రెండు, మూడు నెలల నుంచి దుప్పులు, కనుజులు అడవి పందులను వేటాది వాటి మాంసాన్ని బహిరంగంగానే బెండాలపాడు, చంద్రుగొండతో పాటు దూర ప్రాంతాలకు రవాణా చేస్తూ కేజీ రూ.వెయ్యి నుంచి రూ.1500కు వరకు అమ్ముతున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. అందులోనే భాగంగా విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం రాత్రి కూడా వేటాడిన జంతువుల మాంసాన్ని బెండాలపాడు చంద్రుగొండలో ఆదివారం పలువురు కొనుగోలు చేసినట్లు సమాచారం. అడవులను వన్య ప్రాణాలను కాపాడుకుంటూ ఉన్నత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ల రాష్ట్రస్థాయిలో వివిధ ప్రశంసలు ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారి ఘనత ఈ మండలానికి ఉంది. ఆఖరికి విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన శ్రీనివాసరావు లాంటి అధికారిని కోల్పోవడంతో ఇప్పుడు ఉన్న అధికారులు అడవులను వన్య ప్రాణులను కాపాడాల్సిన అధికారులే కనికరం లేకుండా వన్య ప్రాణులను వేటాడే వారితో సయ్యంటున్న అధికారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## తిరుపతి సాహితీ బ్రహోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చిట్టె లలిత

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టె సిద్ధలలిత నియమితులయ్యారు. ఐఎస్‌వో గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ ఈ నియామక పత్రాన్ని ఆదివారం జారీ చేశారు. ఏప్రిల్ 9,10వ తేదీలలో పుణ్యక్షేత్రమైన తిరుపతి మహతి ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో48 గంటల పాటూ సాహితీ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక కవులు, కళాకారులు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలతో, పుస్తకావిష్కరణలతో, నృత్యప్రదర్శనలతో ప్రపంచ సాహితీ చరిత్రలో పలు రికార్డులను కైవసం చేసుకోబోతుందని చిట్టె సిద్ధలలిత తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించిన సంస్థ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ విజయవంతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనే కవులు, కళాకారులు తమ పేరును నమోదు చేసుకోవాలని వివరాలను 7981673553 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## గ్రామీణ యువత క్రీడలు, విద్యలో రాణించాలి

**-దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్**

**-చిన్ననల్లబెల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఏజెన్సీలోని యువత విద్య, క్రీడ రంగాలలో రాణించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ అన్నారు. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో యూత్ అసోసియేషన్ (సీసీఏ) నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఏటా యూత్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌లను నిర్వహించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాలలోని యువత ఉద్యోగ, ఉపాధి రంగాలలో ముందుండాలని, ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్‌లను సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన యువతకు విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులు స్నేహభావంతో టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తునికా కామేష్, ఎంపీటీసీ తునికి సీత, తెల్లం భీమరాజు, దామెర్ల శ్రీనివాస్, కొమ్ము రంజిత్‌కుమార్, పొడియం సుబ్బారావు, శ్యామల చంటి, తునికి జయరావు, రమేష్, సాయిబాబు, నాగార్జున, స్థానిక గ్రామయువత, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌కే బియ్యంపై అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ఉన్న రేషన్ షాపు వద్ద జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎం.మల్లికార్జునబాబు ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల రేషన్ షాపు డీలర్‌లకు ఫోర్టిఫైడ్‌రైస్‌పై అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బీసీఎస్‌వో మల్లికార్జునబాబు మాట్లాడుతూ .. ఫోర్టిఫైడ్ బియ్యంలో మూడు అత్యంత అవశ్యక సూక్ష్మ పోషకాలైన ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బీ12లు నిర్ధారిత మోతాదులో కలపబడి ఉంటాయని, ఇది మామూలు బియ్యంలాగే కడిగి వండుకోవాలని, ఈ ఎఫ్ఆర్‌కే రైస్ తీసుకోవడం వల్ల రక్తహీనత మరియు పుట్టిన బిడ్డను పుట్టకతో వచ్చే రుగ్మతలు తొలగిపోతాయని విటమిన్ బి12 వలన మెదడు, నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని, శరీరంలో రక్తం తయారు కావడానికి సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఇట్టి విషయాలన్ని కార్డుదారులందరికి అవగాహన కల్పించి పోషకాలు కలిగిన బియ్యాన్ని తప్పనిసరిగా వండుకోవాలని, ప్రజలకు తెలపాలని, ఈ సందర్భంగా డీలర్‌లకు అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం, చర్ల మండలాలకు రేషన్‌డీలర్‌లు పాల్గొన్నారు.

# రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి

**-భద్రాద్రి రామయ్య సన్నిధికి పోటెత్తిన భక్తజనం**

**-నేత్రనందపర్వంగా శ్రీసీతారాముల కళ్యాణం**

**-తలంబ్రాలకు 80 క్వింటాల బియ్యం సమర్పించిన జంగారెడ్డిగూడెం భక్తులు**



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన పరిసర ప్రాంతమంతా రామనామంతో మారుమ్రోగింది. ఆదివారం సెలవు దినం



కావడంతో అనేక మంది భక్తులు భద్రాచలం దివ్యక్షేత్రానికి పోటెత్తారు. ఉదయం నుండే దేవస్థానంలో జరుగు వివిధ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయమే సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీసీతారామచంద్రుల నిత్యకళ్యాణం, మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ప్రాంగణంలోని గోపురం ఎదురుగా గల శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామరక్షాపూజ, శ్రీస్వామి వారి మూలవరులకు అంతరాలయ అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా జంగారెడ్డిగూడెంకు చెందిన భక్తులు శ్రీస్వామి వారి శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ తలంబ్రాల కొరకు 80 క్వింటాల బియ్యం దేవస్థాన అధికారులకు సమర్పించారు.



**-నేత్రనందపర్వంగా శ్రీసీతారాముల కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి తీరుతాం

**-బూర్గంపహాడ్ జర్నలిస్టులకు ప్రభుత్వ విప్ రేగా హామీ**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని ప్రభుత్వ విప్, భారాస పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు హామీ ఇచ్చారు. ఆదివారం కరకగూడెం మండలంలో మర్ధారంలోని శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించేందుకు వెళ్ళిన రేగాను బూర్గంపహాడ్ జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ .. 2022న సీఎంవో నుండి కొత్తగూడెంలో 143



సర్వేలో జిల్లాలోని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల ప్రక్రియలో భాగంగా ఇంటి స్థలాలను ఇవ్వలని కోరగా దీనికి స్పందించిన ఆయన తప్పకుండా జర్నలిస్టుందరికి ఇంటి స్థలం ఇచ్చి తీరుతామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేరుతుందని హామీ ఇచ్చారు. అనంతరం రేగా కాంతారావును జర్నలిస్టుందరూ ఘనంగా సన్మానించారు. రేగాను కలిసిన వినతిపత్రం సమర్పించిన వారిలో తాళ్ళూరి శ్రీహరి, కందూరు శ్రీనివాసరెడ్డి, తోకల మోహన్‌రావు, జక్కిరెడ్డి మల్లారెడ్డి, బర్ల జోష్, మందపాటి వెంకటరెడ్డి, బండారు మహేంద్ర, బండారి మహేష్, రామకృష్ణ, తేజావత్ వినోద్, ఆవుల మహేందర్‌రెడ్డి, పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి, గుర్రం రవి పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించుతాయి

**-గౌరవరంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పలువురు వక్తలు అన్నారు. మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో ఫ్రెండ్స్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. గత 20 రోజులుగా ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహకులు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి లక్ష్మీనగరం గ్రామానికి చెందిన టీం కైవసం చేసుకోగా రూ.20వేల నగదు, షీల్డ్‌లను స్పాన్సర్ ఎండీ హలీంఖాన్ అందించగా, రెండవ



బహుమతి లచ్చిగూడెం గ్రామానికి చెందిన టీం కైవసం చేసుకోగా రూ.15వేల నగదును, షీల్డ్‌ను, మూడవ బహుమతి మంగువాయిబాడువా గ్రామానికి చెందిన టీం కైవసం చేసుకోగా రూ.10వేల నగదు, షీల్డ్ అందుకుంది. నాలుగవ బహుమతిని బైరాగులపాడు బీ.టీం రూ.5వేల నగదు, షీల్డ్‌లను స్పాన్సన్ బిఆర్ఎస్ దుమ్ముగూడెం మండల కమిటీ చేతులమీదుగా విజేతలకు అందించారు. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ లకు రూ.1000ల చొప్పున స్పాన్సర్ దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, స్థానిక సర్పంచ్ జోడి జ్యోతి, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, ఇర్ప చంటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ హలీంఖాన్, మానె రామకృష్ణ, అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, తోటమళ్ళ సుధాకర్, కణితి లక్ష్మణ్, నిర్వహకులు సురేష్, రమేష్, నాగార్జున, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభ సర్వసభ్య సమావేశం

**ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల మ్యూచువల్లీ హౌస్ బిల్డింగ్ కో ఆపరేట్ సొసైటీ**



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల మ్యూచువల్లీ హౌస్ బిల్డింగ్ కో ఆపరేట్ సొసైటీ ఖమ్మం జిల్లా మహాసభ సర్వసభ్య సమావేశం ఆదివారం సంఘ భవనంలో ఎండి సలీం అధ్యక్షతన ఈ సమావేశంనకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్ విచ్చేశారు. ఈ సమావేశంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ ఇండ్ల స్థలాల గురించి చర్చించారు. అనంతరం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయకుమార్‌లు సొసైటీ సభ్యులకు ప్లాట్లు మంజూరు కావడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవాధ్యక్షులు ఎండి అబ్దుల్ హకీమ్, ముఖ్య సలహాదారులు కె కోటేశ్వరరావు, సొసైటీ ఉప అధ్యక్షులు దాసరి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి టి పంతులు, కోశాధికారి కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు ఎం బాబురావు, జి రాములు, బి రామారావు, పి నర్సింహారావు, అజీముద్దీన్, ఎల్ గంగన్న, కె రాఘవులు, ఐ ఆధినారాయణ, వి నాగరాజు, సీహెచ్ రమేష్, ఎస్‌కె హుస్సెన్ హమద్, జిల్లా కోశాధికారి ఎస్వీ ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెంలో పొలాలకు రాజబాటలు వేసిన మంత్రి పువ్వాడ

**రూ.2కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్న డొంక రోడ్ల నిర్మాణ పనులు**

**హరిస్తున్న రైతన్నలు**



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త : ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధిని మంత్రి అజయ్ వరుగులు పెట్టిస్తున్నాడనడంలో ఏలాంటి సందేహాలు లేవు. రఘునాథపాలెం మండలంలో రైతులు పొలాలు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా రోడ్ల రూపురేఖలు మారాయి. మండల వ్యాప్తంగా ప్రధాన రోడ్లు అన్ని ఇప్పటికే సుందరంగా తయారైయ్యాయి. 10 సంవత్సరాల క్రితం ఖమ్మం నియోజకవర్గంను చూసి ఇప్పుడు చూసినవాళ్ళు అబ్బురపడుతున్నారు. గతంలో కొంత అభివృద్ధి జరిగినా ఇప్పుడు 100ల కోట్లతో పనులు జరుగుతున్నాయి. దానిలో భాగంగానే రఘునాథపాలెం మండలంలో రైతులు పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు లేకుండా రూ. 2కోట్ల ప్రత్యేక నిధులతో డొంక రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పూర్తి కావచ్చాయి. ఈ సందర్భంగా మండల ప్రజానీకం, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పాల్గొన్నారు.

# ఏజెన్సీ జాకీచాన్ ...!!

**-కరాటే పోటీలలో హైద్రాబాద్‌తో పోటీపడి గెలిచి బంగారు పథకం కైవసం**



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలానికి చెందిన బండారు శ్రీహరి చర్ల మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కరాటే యందు ప్రత్యేకమైన అభిరూచిపై మాస్టర్ మూర్తి నందు శిక్షణ పొంది, ఈనెల 26వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ 2023లో వరంగల్ నందు జరిగిన ఫైటింగ్ పోటీలలో హైదరాబాద్‌పై గోల్ మెడల్ సాధించాడు. ఈ పోటీలకు అధ్యక్షత సినీ యాక్టర్ డాక్టర్ సుమాన్ తల్వార్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందించడమైనది. భద్రాచలం నుండి 20 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని వారివారి ప్రతిభలను చాటుకున్నారు. అందరిలో భద్రాచలం యువకుడు ప్రతిభను చాటడం, గోల్డ్ మెడల్‌ను సాధించడం విశేషం, హర్షనీయమని వక్తలు పేర్కొంటున్నారు. ఈ విషయం పట్ల భద్రాచలం పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పర్ణశాల దేవాలయంలో కలశ ప్రతిష్ట పూజలు ప్రారంభం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో రాజగోపురం విశ్రాంతి మండపం ఉపాలయాలకు శిఖర ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం అంకురారోపణ జరిగింది. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పరిషత్ దర్శనం, ముస్సు సంగ్రహణ, తదితర కార్యక్రమాలను ఆలయ పండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ నెల 26 నుండి మార్చి 1వ తేదీ వరకు శిఖర ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేఖర్, ఆలయ ఇంచార్జ్ రమేష్, వేద పండితులు కేశ స్థలసాయి, శ్రీసీతారామాను జాచార్యులు, ఏ.విజయరాఘవన్, భార్గవాచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు, పర్ణశాల దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు

**-50వేలు విరాళం అందజేసిన విప్ రేగా**

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని అమరారం పంచాయతీ కొత్తూరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు ఆదివారం ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ఠకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు రూ.50వేలు విరాళంగా ప్రకటించారు. విప్ రేగా కాంతారావు ఇచ్చిన రూ.50వేలను ఆత్మ కమిటీ ఛైర్మన్ పోనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పోనుగోటి కామేశ్వరరావు చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బిజ్జ రమేష్‌కు అందజేశారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే రేగా కాంతారావుకు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి నరసింహారావు, అమరారం ఎంపీటీసీ కాయం శేఖర్, బిజ్జ నవీన్, బిజ్జ నాగరాజు,ఎర్రకుమార్ గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోమ్లా నాయక్ విగ్రహావిష్కరణ

**- పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి**

సుజాతనగర్, ఫిబ్రవరి 26 - ప్రభాతవార్త:



బంజారా జాతిపిత, ఆదర్శ వ్యక్తి, తన వైద్యంతో పునర్జన్మనిచ్చిన మహావ్యక్తి పోమ్లా నాయక్ అని, భూ స్వామిని వారి గుండాలను తరిమి కొట్టి భూములు కాపాడిన పోరాట వీరుడు, ధీశాలి అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని మంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పోమ్లా నాయక్, బీబీ నాయకన్‌ల విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుమారులు ధర్మా, భీమారావు, బాబురావులు, బానోత్ విజయాబాయి, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన కొడెబోయిన రవి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



సామాజిక న్యాయవేదిక భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోడెబోయిన రవిపటేల్ అధ్యక్ష పదవికి రాజీనామా ఆదివారం జనసేన పార్టీలో చేరారు. ఈయనకు జనసేన కార్యకర్తలు జనసేన కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ .. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆకర్షితుడనై జనసైనికులు గోవింద్, వెంకటేశ్వరరావు, కొసన అంకబాబు సమక్షంలో పార్టీలో చేరానని అన్నారు. అదేవిధంగా మరికొంతమంది యువకులు సభ్యత్వం తీసుకుని పార్టీలో చేరారు.

# నేడు పరకాలలో రేవంత్‌రెడ్డి యాత్ర

**భారీగా ఏర్పాట్లు చేసిన**

**కాంగ్రెస్ శ్రేణులు**

పరకాల, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి సోమవారం పరకాల నియోజకవర్గానికి చేరుకుంటారు. ఆయన చేపట్టిన హాత్‌సే హాత్ జూడో అభియాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6న ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన పాదయాత్ర ఆయా జిల్లాల్లో సాగి నేడు పరకాలలో ప్రారంభం కానుంది.

**అడుగడుగున భారీ ఏర్పాట్లు :** పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పరకాలలో పర్యటించనున్న నేపథ్యంలో నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం చేసే కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జనంను భారీగా తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేసే ప్రాంతాల్లో,



గ్రామాల్లో భారీగా స్వాగత ఏర్పాట్లు చేశారు. అడుగడుగున ఫ్లెక్సీలు, ఏర్పాటు చేస్తున్నారు. తోరణాలు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేసి గ్రామాల్లో ప్రజలను పెద్ద సంఖ్యలో వచ్చే విధంగా నియోజకవర్గ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రకు భారీగా జన సమీకరణ చేసేందుకు ఎవరికి వారు ప్రయత్నాల్లో నిమగ్నమైయ్యారు.

# వర్షపు బురద గుంటలు అలాగే !

**సీజనల్ వ్యాధులు**

**షరా మామూలే!**

పరకాల- ప్రభాతవార్త

లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీటితో నుండిన బురద గుంటలు మురిగి పోయాయి. ఆ ప్రాంతాలలో దోమలు స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్నాయి. అవి అనునిత్యం దాడులకు పాల్పడుతూ ప్రజలు వ్యాధి గ్రస్తులను చేస్తూన్నాయి. అలాంటి బురద గుంటలో లోతట్టు ప్రాంతాలలోని జనాలలో కనీసం ఇంటికి ఒకరైనా వ్యాధి గ్రస్తులు ఉంటున్నారు. కొందరు వాంతులు విరోచనాలతో





బాదపడుతుంటే. మరికొందరు మల్లేరియా, డయేరియా లాంటి రోగాలతో అలమటిస్తున్నారు. ఒక్క వర్షపు నీటి చుక్క కూడా బురద గుంటలో నిల్వ ఉండకూడదని అలా నిలిచి నీటిని సైడ్ కాలువల్లోకి మళ్లించాలని పరకాల మున్సిపల్ కమీషనర్ ఆదేశించినప్పటికీ సఫాయి జవాన్లు ఆయా ప్రాంతాలలోని బురద గుంటలు నీటిని సైదు కాలువల్లోకి మళ్లించిన దాఖలాలు లేవని ఆయా ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వ్యాధులతో సతమతమవుతున్న ప్రజానీకానికి కొత్త విపత్తు డెంగ్యూ వ్యాధి వస్తున్న వార్తలతో జనం జరువుకుంటున్నారు. కరోనా కంటి భయంకరమైన వైరస్ డెంగ్యూతో ఆందోళనకు గురవుతున్నారు. కరోనా కాలంలో ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులను తలుచుకొని జరుపుకుంటున్నారు. అన్న పనాదులు కరువైన ఆ రోజులను గుర్తు చేసుకొని దేవుడా! అలాంటి విపత్తు రాకుండా చూడూ అంటూ వేదుకుంటున్నారు. కాగా ప్రబలుతున్న సీజన్ అరికట్టడానికి నివారణ చర్యలకు శ్రీకారం చుట్టాలని లోతట్టు ప్రాంతాల వాసులు, పురపాలక సంఘం పాలకులను డిమాండ్ చేస్తున్నారు. అసలు పురపాలకులు ఉన్నారనా అని బాధిత ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సింగరేణి అభివృద్ధి

భూపాలపల్లి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసిఆర్ ప్రభుత్వం వలన సింగరేణి సంస్థ గణనీయంగా అభివృద్ధి సాధించిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా నాయకులు ఏబూసి ఆగయ్య, బడితెల సమ్మయ్య అన్నారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలోని ఏ బొగ్గు పరిశ్రమలో లేని విధంగా సీఎం కేసిఆర్ సర్కార్ సింగరేణి కార్మికులకు అనేక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించటం జరిగిందని, అంతే కాకుండా సింగరేణి సంస్థ 23 శాతం అభివృద్ధి రేటు సాధించిందని అన్నారు. బీజేపీ ఎంఎల్ఎ ఈటెల రాజేందర్ నిజాలు తెలియకుండా అబద్దాలు మాట్లాడటం పట్ల తీవ్రంగా ఖండించారు. 1997లో రద్దయిన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌ను టిఆర్ఎస్



ప్రభుత్వం మెడికల్ ఇన్‌వాలీడేషన్ ద్వారా 2018 నుండి అమలు చేసి 10 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. అంతే కాకుండా మరో 8 వేల మందికి నేరుగా కొత్త ఉద్యోగాలను ఇచ్చిన ఘనత టిఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. ఉచిత విద్యుత్, ఏసీ సదుపాయం, మెరుగైన వైద్య సౌకర్యం వంటి అనేక పథకాలను అమలు చేయటం జరిగిందని, కోలిండియాలో లేని అనేక సదుపాయాలను కల్పించిందని గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, చల్ల జక్కిరెడ్డి, సదానందం, గౌరిపతిశర్మ, జగత్‌రావు, సజ్జనపు స్వామి, గొడిషె చక్రపాణి పాల్గొన్నారు.

## ప్రధానిమోదీ మన్‌కి బాత్ కార్యక్రమం వీక్షించిన బాజాపా నేతలు

పరకాల, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



పరకాల పట్టణ బిజెపి నాయకులు ఆదివారం టీవీల్లో ప్రసారం అయిన ప్రధాని నరేంద్రమోడీ 'మన్‌కిబాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ఆధ్వర్యంలో నేతలు వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన విజయాలు, దేశ రక్షణలో సైనికులు వసతుల గురించి జాతీయ ప్రయోజనాలు కలిగిన ప్రజాసంక్షేమ పథకాలు, వాటి అమలు మన దేశానికి ప్రపంచంలో వస్తున్న గుర్తింపు గురించి మోడీ వివరించారన్నారు. మన దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా తీర్చిదిద్ద కార్యక్రమంలో అందరు భాగస్వామ్యం కావాలని చెప్పడం జరిగిందని తెలిపారు. పార్టీని బలంగా తయారు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జి సంఘ పురుషోత్తం, నాయకులు, దొనికిన శ్రీనివాస్, సామంతుల బిక్షపతి, సంఘ నరేష్, సంఘ ప్రభాకర్, అడిగిచర్ల పరమేశ్వర్, గోరంట్ల వెంకటరాజ్యం, దాసరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'బండా'కు బ్రహ్మరథం పట్టిన ముదిరాజ్‌లు!

**100 వాహనాలతో స్వాగతం!**

పరకాల, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

డిప్యూటీ చైర్మన్‌గా పదవి చేపట్టిన బండా ప్రకాష్ పరకాల నియోజకవర్గానికి తొలిసారిగా చేస్తున్న సందర్భంగా పరకాలకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుని ఆధ్వర్యంలో ముదిరాజులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బండా ప్రకాష్ చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల ప్రాంతంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు తరళివచ్చారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న పరకాలకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకుడుల కుంకుమేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త బండి శ్రీధర్ నాయకత్వంలో పరకాల నుంచి కంఠాత్మకూర్ గ్రామానికి వంద ద్విచక్ర వాహనాలలో బాన సంచ కాలుస్తూ తరళివెళ్లారు. పరకాల నుంచి తరళిన నాయకులు బండా ప్రకాష్ ముదిరాజ్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి శ్రీధర్ మాట్లాడుతూ వరంగల్ ముద్దుబిడ్డ బండ ప్రకాష్‌కు డిప్యూటి చైర్మన్‌కు ఎంపిక చేయడం పట్ల సీఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటి చైర్మన్‌గా బండా ప్రకాష్ ఆ పదవికి మరింత వన్నె తేవాలని అన్నారు. మేధావి బడుగు బలహీన వర్గాల నాయకుడు బండ ప్రకాష్ తనకున్న రాజకీయ అనుభవం పరిజ్ఞానంతో డిప్యూటి చైర్మన్ పదవికి మరింత వన్నె తేవాలజీ శ్రీధర్ ఆకాంక్షించారు. డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఎంపీగా, ఎమ్మెల్సీగా విశేషమైన సేవలు అందించి, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో డిప్యూటి చైర్మన్‌గా ఎన్నిక కావడం గొప్ప అవకాశం అన్నారు. బండ ప్రకాష్ డిప్యూటి చైర్మన్‌గా ఉన్నతమైన సేవలు అందించి ఆ పదవికి, తెలంగాణ శాసన మండలికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# పై చదువులకు ఇంటర్ విద్యే కీలకం: ప్రముఖ విద్యావేత్త ఎంసీ నాగిరెడ్డి

### - సాహితి జూనియక్ కళాశాలలో వీడ్కోలు సమావేశం







<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే అనంతరం ఉన్నతమైన కెరీర్‌కు ఇంటర్మీడియేట్ విద్యే కీలకమని ఇంటర్ విద్యను అభ్యసించే సమయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా జీవితం అందకారం అవుతుందని ప్రముఖ విద్యావేత్త ఎంసీ నాగిరెడ్డి అన్నారు. ఇల్లెందు పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తాము పస్తులుండి తమ పిల్లలను చదివిస్తున్నారని, వారి ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపాలని అప్పుడే విద్యార్థులు తాము చదివిన చదువకు అర్థం ఉంటుందని అనాన్నరు. ఏజెన్సీ నియోజకవర్గ కేంద్రమైన ఇల్లెందులాంటి మారుమూల ప్రాంతంలో ఏ విధమైన కార్పోరేట్ విద్యాలయాలు లేకపోయినా, నామమాత్రపు ఫీజులతో అంతకు మించిన విద్యను సాహితీ జూనియర్ కళాశాల అందిస్తుందని, ఇంతటి సదావకాశాన్ని ఉపయోగించుకుంటున్న తల్లిదండ్రులు అభినందనీయులని అన్నారు. నేడు ప్రపంచానికి టెక్నాలజీ ఎంత అవసరమో అంతే రేంజీలో విద్యార్థులను పక్కదారి పట్టస్తున్నదని తెలిపారు. టెక్నాలజీని మంచికి మాత్రమే ఉపయోగించుకొని చెడుకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు తమ లక్ష్యానికి చేరుకునేంత వరకు నిరంతరం శ్రమించాలని కోరారు. అప్పుడు మాత్రమే తమ లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని నాగిరెడ్డి తెలిపారు. నాలుగు వందలకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు అందరికీ యాజమాన్యం మెమోంటోలను అందజేసి ప్రోత్సహించింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కూడా వారి నిత్య జీవితంలో ఉపయోగపడే బహుమతులు అందజేసి గౌరవించారు. ఈ వీడ్కోలు సమావేశంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు రామలింలగేశ్వరరావు, సాహితీ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గుజ్జర్లపూడి రాంబాబు, సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు బి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# ఆరుపదుల వయస్సులో......సమ్మేళనం....సత్కారం....సంతోషం....

## -పానుగోడులో ఆహ్లాదకరంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



<u>గరిడేపల్లి,పిబ్రవరి 26 ప్రభాతవార్త</u>

ఆరుపదులు దాటిన వయసు ్సలో...ఆనందోత్సవాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికి ఆదర్శంగా నిలిచేవిధంగా చిన్ననాటి స్నేహితులను కలుసుకుని సరదాగా గడిపేందుకు వయస్సు అడ్డుకాదని గుర్తుచేస్తు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో 1973-74 సంవత్సరం పదవతరగతి బ్యాచ్ కు చెందిన వారు పూర్వ విద్యార్థుల సమ్మెళనం నిర్వహించుకున్నారు. ప్రతి ఒక్కరికి దాదాపు 65 సంవత్సరాలు వయస్సు కలిగివున ్న సమయంలో ఒకరికి చిన్న ప్పటి స్నేహితులందరిని ఒక దగ్గరికి చేర్చి గత స్మతులను నెమరవేసుకోవాలనే ఆలోచన వచ్చింది.. ఆలోచనను వెంటనే ఆచరణ రూపంలో పెట్టి ఎట్టకేలకు ఎక్కడ ఎక్కడో స్థిరపడిన స్నేహితులందరు ఒక దగ్గరకు చేరుకున్నారు. ఈస్నేహితులంతా ముసలివాళ్లయినప్పటికి పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మెళనం పేరుతో సమావేశం అయ్యారు. వచ్చిన వారంతా అందుబాటులో ఉన్న కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనటం విశేషం. పాఠశాలకు చేరుకున్న ఈ ఆరుపదుల వయస్సుగల విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య ఉల్లాసంగా...ఉత్సాహంగా గడిపారు. తోటి స్నేహితులతో చిన్ననాటి విషయాలను ముచ్చటించుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలవటంతో అందరి కళ్లల్లో ఆనందం ఉట్టిపడింది. పాఠశాలలో ఆడుకున్న స్థలాలను కలియతిరిగారు. క్లాస్‌రూంలో అల్లరిని అందరితో పంచుకున్నారు. ప్రస్తుతం ఉన్న కుటుంబ వివరాలను,కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈసమావేశానికి అప్పుడు విద్యను బోధించిన ఉపాధ్యాయులైన పి.రంగారావు, అలుగుబెల్లి కృష్ణారెడ్డిలను సత్కరించి గురువందనం చేశారు. బొలిశెట్టి సత్యం, బి.నాగయ్య, ఎస్‌కె ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశం ఆద్యంతం ఆనందభరితంగా సాగింది. కార్యక్రమంలో గ్రామసర్పంచు జోగు సరోజనమ్మ, మేకల వీరయ్య,శ్రీను, లింగారెడ్డి, గోపయ్య, లక్ష్మినారాయణ, బండా వెంకటరెడ్డితో పాటు

# ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమం



<u>నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:</u>

భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు నకిరేకల్ పట్టణంలోని బొడ్రాయి బజారు వార్డు కోట గురుజు వార్డ్‌లో శక్తి కేంద్ర ఇంచార్జి చెవుగోని నాగయ్య గౌడ్ అధ్యక్షతన ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కేసిఆర్ ప్రజావ్యతిరేక కుటుంబ పాలన పట్ల ప్రజలందరూ వ్యతిరేకంగా ఉన్నారని రాబోయే రోజుల్లో కేసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి వినియోగించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 218వ బిజెపి బూతు అధ్యక్షుడు నడికుడి సైదులు, 219వ బూత్ అధ్యక్షులు నడికుడి ప్రశాంత్, 220వ బూతు అధ్యక్షుడు నడికుడి నవీన్ మరియు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యక్రమాల నిర్వహణ సెల్ కన్వీనర్ చీనేని జానీ జిల్లా నాయకులు గర్రె మురళీమోహన్, పాలడుగు నాగేష్, మండల ఉపాధ్యక్షులు జనగాని రాములు, ఎస్సీ మోర్చా టౌన్ ప్రధాన నల్లగొండ లింగయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




## కోల్ ఇండియా స్థాయి చెస్ పోటీలో విజేతను అభినందించిన జీఎం



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

2022-23 క్రీడా సంవత్సరానికి గాను పశ్చిమ బెంగాల్‌లోని సాంక్టోఇరాయలో నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి చెస్ పోటీలలో ఫస్ట్ రన్నరప్‌గా విజయం సాధించిన చెస్ క్రీడాకారుడు, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జగన్మోహన్‌రావును ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు అభినందిచారు. ఆదివారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో జీఎం ఎం.షాలేంరాజు చేతుల మీదుగా ఫస్ట్ రన్నరప్ బహుమతి, సంబంధిత ప్రశంసా పత్రం డాక్టర్ జగన్మోహన్‌రావు అందుకున్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో మరిన్ని బహుమతులు గెలుచుకోవాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ క్రీడాకారులకు ఇస్తున్నటువంటి సౌకర్యాలు, ప్రోత్సహాకాన్ని ప్రతి క్రీడాకారుడు వినియోగించుకొని మరిన్ని బహుమతులు గెలుచుకోని సంస్థ పేరును నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, క్రీడల కార్యదర్శి జి.శ్రీహరి, క్రీడల సమన్వయకర్త డి.శ్రీనివాసరావు, అధికారులు బాలాజి నాయుడు, మహేశ్వర్, సాయిస్వరూప్ పాల్గొన్నారు.

### అనారోగ్యానికి గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

ఇల్లెందు పట్టణంలోని 17వ వార్డు నివాసి ఆటో డ్రైవర్ ఆలూరి హరికుమార్ మాదిగ గత ఎనిమిది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్పందించిన శ్రీహరి నివాసం గ్రూప్ డెవలపర్స్ ఛైర్మన్ పెండ్యాల హరికృష్ణ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మేకల శ్యామ్, రాచపల్లి శ్రీనివాస్, తుంగపల్లి మహేష్, ఈదుల ముత్తయ్యలు పాల్గొన్నారు.

## తండ్రి కూతురుకు జాతీయ అవార్డులు





<u>గరిడేపల్లి,పిబ్రవరి 26 ప్రభాతవార్త</u>

సమాజసేవలో విశేషమైన సేవలందించిన కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన పగడాల శ్రీను, అతని కూతురు పగడాల ప్రణవిలకు జాతీయ అవా ర్డు వరించింది. జిసిఎస్ వల్లపురి ఫౌండేషన్ నిర్వహించిన స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు 2023 విశిష్ట సమాజసేవలందించిన పలువురికి ఈఅవార్డులు ప్రధానం చేశారు. దీ పగడాల శ్రీను,పగడాల ప్రణవిలు సమాజసేవలందించిన దానికి గుర్తుగా రవీంద్రభారతివేణుగోపాలచారి,దైవాజ్ఞశర్మ చేతుల మీదుగా ఈ అవార్డులను పొందారు. గ్రామానికి ప్రతిష్ట తెచ్చిన పగడాల శ్రీను కుటుంబాన్ని పలువురు అభినందించారు.

# పేటలో ప్రజాగోస బిజెపి భరోసా





భారీ ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు

***అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:***

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రం అశ్వారావుపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బిజెపి నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు మాట్లాడుతూ తెలంగాణలో గెలుపే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని అన్నారు. వేలాది మంది ప్రజలను తరలించి, లక్షలు ఖర్చుతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో నాయకులు ఊకదంపుడు ప్రసంగం చేసి ఆపై మాయమైపోతున్నారని అన్నారు. ప్రజల కష్టాలు తెలియాలంటే పట్టణ కూడలిలో, గ్రామాల్లో రచ్చబండల వద్ద ప్రజలను కలిస్తేనే సామాన్య ప్రజానీకం బాధలు తెలుస్తాయని అన్నారు. ప్రజల్లోకి నేరుగా వెళ్ళేందుకు స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మోస పూరిత హామీలు ఇచ్చి అవేమి అమలు చేయకుండా ప్రేజలను మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో బాగుపడిన కుటుంబం ఏదైనా ఉందంటే అది కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మెట్ట వెంకటేష్, బండారు చంద్రశేఖర్, నైనవరపు రాజేష్, మానేపల్లి శ్యామ్, మెట్ట రాజేష్, కుమార్ రాజ, ఎస్‌విటి కొండ, సోలస పుష్కర్ కుమార్, కలకోటి కృష్ణారావు, ఆంజనేయులు, బండారు శ్యామ్, శ్రీను, నిరంజన్ దాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో దారా కృషి అమోఘం





**- వరంగల్ పిడిజి పోకల చందర్**

*తల్లాడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో దారా శ్రీనివాసరావు కృషి అమోఘం అని వరంగల్ పిడిజి పోకల చందర్ అన్నారు. స్థానిక ఆర్అండ్‌బి గార్డెన్‌లో రీజనల్ చైర్‌పర్సన్‌గా దారా శ్రీనివాసరావుతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మాట్లాడుతూ పదమూడు సంవత్సరాలు లయన్స్ క్లబ్‌ను సభ్యుల సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఆయన పరిధిలోని 9 క్లబ్‌లు కూడా ఆశించిన స్థాయిలో ఉన్నాయని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలకు గాను రీజనల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేయడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం పేదలకు రెండు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. అంతకు ముందు దారా కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణరెడ్డి, నంబూరి మధు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, పెనుగొండ ఉపేందర్, కర్నాటి లక్ష్మారెడ్డి, మిట్టపల్లి నరసింహారావు, అనుమోలు సర్వేశ్వరరావు, పులవాల వెంకటేశ్వరరావు, రాజశేఖరరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి కృష్ణ, ఎముకపాటి దర్గయ్య, నంబూరి కనకదుర్గా ప్రసాద్, బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ స్వామివారికి బంగారు అభరణాన్ని

# బహుకరించిన నిజాం కుటుంబ సభ్యులు






***యాదగిరిగుట్ట ప్రభాతవార్త:***

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తరువాత మొదటిసారి శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించుచున్న సందర్భంగా నిజాం కుటుంబము తరపున ప్రిన్సెస్ బేగం సాహిబ ఎస్రా బిర్గన్ ఆదివారం బంగారు హారమును వైటిడిఏ వైస్ చైర్మన్ కిషన్ రావు ద్వారా ఆలయ కార్యనిర్వాహణాధికారి గీతకు ప్రధాన ఆలయంలో అందజేశారు. బంగారు ఆభరణానికి మొదటగా ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీ స్వామివారికి అలంకరించారు. 67 గ్రాముల బరువున్న ఈ హారం సుమారు నాలుగు లక్షల విలువ ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ దోర్బల భాస్కర శర్మ, ఆలయ అధికారులు సురేందర్‌రెడ్డి, రఘు, అర్చకులు పాల్గొన్నారు.




## గోవర్ధనగిరి దారునిగా శ్రీలక్ష్మీనరసింహుడు



***యాదగిరిగుట్ట ప్రభాతవార్త:***

యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజు ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు గోవర్ధనగిరి దారుని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తిరువీధి సేవ ఉత్సవం జరిగింది. ప్రధానార్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహచార్యులు, ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి, డీఈఓ దోర్భల భాస్కర శర్మ, ఏఈఓలు గట్టు శ్రవణ్‌కుమార్ గుప్త, గజ్వేల్ రమేష్‌బాబు, సూపర్డెంట్ సురేందర్‌రెడ్డి, ఇతర ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ స్వామి వారు సింహ వాహన సేవలో ఊరేగారు. ఆలయ అధికారులు అర్చకులు, ఉద్యోగులు, భక్తులు ద్వానాల మధ్య ఈ కార్యక్రమం సాగింది.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న సినీ నిర్మాత దిల్‌రాజు



***యాదగిరిగుట్ట ప్రభాతవార్త:***

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆదివారం సినీ నిర్మాత దిల్‌రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలో శ్రీ స్వామివార్లకు సువర్ణ పుష్పార్చన గావించిన అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయ అధికారి రాజు అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందించారు.

## ధార్మిక, సంగీత, సాహితీయ మహాసభలు ప్రారంభం



***యాదగిరిగుట్ట ప్రభాతవార్త:***

శ్రీలక్ష్మి నరసింహ స్వామీ వారి వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా ఆదివారం ధార్మిక సంగీత సాహితయ మహా సభలను ఆలయ అనువంశిక ధర్మకర్త లక్ష్మీ నరసింహా మూర్తి, కార్యనిర్వహణ అధికారి గీత, డీఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఈవోలు రామ్మోహన, జూసెట్టి కృష్ణ, గట్టు శ్రవణ్‌కుమార్‌గుప్తా, గజ్వేల్ రమేష్‌బాబు, సురేందర్‌రెడ్డి, శ్రవణ్, వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

# అలనాటి గురువులకు ఘన సన్మానం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వైరా, ఫిబ్రవరి26,ప్రభాతవార్త: వైరా వాసవి కళ్యాణ మండపంలో 1985-86 పదో తరగతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. అలనాటి





గురువులను ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువునే ప్రత్యక్ష దైవంగా భావిస్తూ విద్యార్థులు తీర్చిదిద్దిన గురువులను మరువలేమని, అలనాటి విద్యార్థిని, విద్యార్థులు అన్నారు. 37 సంవత్సరాల తర్వాత చదువుకున్న అలనాటి విద్యార్థులను కలుసుకోవడం గురువులను కలుసుకోవడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. గురువులు నేర్పిన సూచనలు మనిషిని అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు అందుకోవడానికి జీవితంలో స్థిరపడటానికి ఎంతో ముఖ్యమైందని, అలనాటి విద్యార్థులు షేక్ పాషా, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శివ గుర్తు చేసుకున్నారు. అనంతరం అలనాటి గురువులు అయిన చిన్నయసూరి, మనోహరరావు, భాస్కర్‌రావు, మిట్టపల్లి పుల్లారావు, కాళికాదేవి, లక్ష్మీబాయి మాట్లాడుతూ అలనాటి విద్యార్థులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని మిమ్మల్ని చూస్తే మాకు అలనాటి జ్ఞాపకాలు గుర్తుకొసునతన్నాయని వారు అనానసరు. మా దగ్గర చదువు నేర్చుకున్న విద్యార్థులు రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారని మాకు చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. అలనాటి విద్యార్థులు కలయికల



సమ్మేళనాన్ని కొమ్మిరిశెట్టి శ్రీధర్, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శివ, రాయల కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ అలనాటి విద్యార్థి లింగాల కమల్‌రాజు, టీచర్ షేక్ పాషా, ఏడునూతల రుక్మిణి, మోహన్‌రెడినడ, కొల్లా రాంబాబు, కృష్ణమోహన్, సుగ్గల రాంబాబు, పిల్లలమర్రి శ్రీకాంత్, కన్నెగంటి నగేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుకుల సంస్థ విద్యాలయం 40వ వార్షికోత్సవం వేడుకలు

వైరా, ఫిబ్రవరి26,ప్రభాతవార్త: వైరాలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల సంస్థ విద్యాలయంలో శనివారం రాత్రి 40వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ జ్యోతిప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గురుకులాలను నడిపిస్తుందని, గురుకుల విద్యార్థులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రధమస్థాయిలో ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వరనయంలో మరిన్ని గురుకులాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఏఎంసి చైర్మన్ వాసిరెడినడ నాగేశ్వరరావు, జనవిజ్ఞానవేదిక నాయకులు




మల్లెంపాటి వీరభద్రరావు, వైరా మున్సిపాల్ కమీషనర్ అనిత, ప్రిన్సిపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు జాతాలను జయప్రదం చేయాలి

చిట్యాల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేపడుతున్న మూడు బస్సు జాతాలతో ప్రజలను చైతన్య పరుస్తామని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల పట్టణంలో మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 15 నుండి 30 వరకు రాష్ట్రంలో బస్సు జాతాలు మూడు ప్రాంతాల నుండి ప్రారంభించి 30న హైదరాబాద్‌లో ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. మార్చి 17న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో హనుమకొండ నుండి నిర్వహించే బస్సు జాతాను సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభోత్సవం చేస్తారని, మార్చి 23న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య ఆధ్వర్యంలో అదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే బస్సు జాతాను పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభిస్తారని, మార్చి 24న రాష్ట్ర నాయకులు జాన్ వెస్లి ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్రను పొలిట్ బ్యూరో సభ్యులు విజయ్ రాఘవన్ ప్రారంభిస్తారని తెలిపారు. మార్చి 30న జరిగే ముగింపు సబకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్‌కారత్ హాజరవుతారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి రెండవసారి అధికారంలోకి



వచ్చినప్పటికి ఆర్ఎస్ఎస్ ఎజెండాలను అవలంబిస్తూ దేశ ప్రజలకు తీవ్ర నష్టం జరిగే విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలైన లౌకిక విధానం, లౌకిక సామరస్యం,మతాల మీద దాడులు, మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. దేశంలోనే కీలకమైన ఆర్థిక సంస్థలు అయినటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసి, విద్యుత్ రవాణా, ఆహార, మైనింగ్ ఓడరేవులు, ప్రచారరంగం వంటి రంగాలన్నీ ఆదాని చేతులో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి, శంకరయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, శీలరాజయ్య, డివైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ అస్తవ్యస్తం : వీరెళ్ళి

నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని వార్డుల్లో ఉన్న రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయని భాజాపారాష్ట్ర నాయకులు వీరెళ్ళి చంద్రశేఖర్ అన్నారు. మర్రిగూడ బైపాస్ నుంచి పిట్టంపల్లి వెళ్ళే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. భాజాపా పట్టణ ఉపాధ్యక్షుడు బద్దం నగేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. ప్రధాన రోడ్డు ఒక్కటి నిర్మాణం నామమాత్రంగా చేస్తూ అక్కడ అక్కడ కోతి బొమ్మలు పెట్టి అభివృద్ధి చేస్తున్నామని స్థానిక నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కమీషన్ల కోసం చేసే పనులు కాకుండా ప్రజలకు అవసరం వచ్చే విధంగా అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బద్దం నగేష్ మాట్లాడుతూ 16 వార్డులో ఉన్న తాళ్ళబాయిగూడెం రోడ్డులో మట్టి టిప్పర్ల కారణంగా 100కు పైగా అడుగులోతు గుంటలు ఏర్పడ్డాయని తెలిపారు. రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టకపోతే ఆందోళన ఉద్రుతం చేస్తామన్నారు. ఈ నిరసన



కార్యక్రమంలో ఆయా కాలనీల నాయకులు సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్, గురుజ నగేష్ గౌడ్, కటికం శ్రీధర్, ఏర్పుల వెంకన్న, రాపోలు భాస్కర్, గడిపాకరవి, బుచ్చయ్య, సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, సైదిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న గ్రంధాలయం మరియు రోడ్డు విస్తరణ పనులను శనివారం సాయంత్రం అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు.

## ఎస్సి వైకుంఠదామం నిర్మాణ పనులకు శంకుస్థాపన

*రూ.17 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథం*



నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: నకిరేకల్ మున్సిపాలిటి రూ. 50లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎస్సి వైకుంఠదామం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనంతరం రూ. 17లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలందరికి మౌలిక వసతులు కల్పించాలన్నదే కేసిఆర్ ప్రభుత్వం ఉద్దేశ్యం. పేద ప్రజలకు అన్ని రకాల వసతులను కల్పించాలన్నదే మాలక్ష్యం. కొంత మంది స్వలాభం కోసం అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు ప్రతి విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం, ఆలోచన మాకు లేదు. తప్పుడు ప్రచారాలతో, లేనిపోని నిందలతో రాజకీయ పబ్బం గడిపితే ప్రజలు ఎప్పటికి సహించబోరు సమస్యలు సృష్టించి, అలజడులను ప్రత్సహించే వ్యక్తిత్వం నాదికాదని నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ్యను, వారు తలదించుకునే పని ఎప్పటికి చెయ్యను.రూ. 1.50 కోట్లతో నకిరేకల్ మండల కేంద్రంలో బ్రహ్మాండంగా అంబేడ్కర్ భవనం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పిటిసి మాద ధనలక్ష్మినాగేష్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ బాలాజీ కౌన్సిలర్లు గడ్డం స్వామి, సునీల్ గౌడ్, చెవుగోని సైదులు గౌడ్, ఉపసర్పంచ్ రాజు మట్టపల్లి రాచకొండ వెంకన్న గౌడ్ సదానందం, ఒంటపాక సుందర్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చిట్యాల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం ఆండాలుకు మంజూరు అయిన రూ. 2లక్షల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అండాలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యుడు, ఉరుమడ్ల మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి రమేష్, గంగాపురం వెంకన్న, గుత్తా వెంకటరామిరెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లిటిల్ ఫ్లవర్ చర్చి శ్రమదానం



*కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)*
తపస్ కాల ఉపవాస దీక్షలలో దాన ధర్మాలు, శ్రమదానాలతో కూడుకున్న విశ్వాసానిన ప్రతి ఒక్క క్రైస్తవులు పాటించాలని లిటిల్ ఫ్లవర్ చర్చి కల్లూరు విచారణ గురువులు రెవ. ఫాదర్ విన్సెంట్ అన్నారు. ఆదివారం కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లిటిల్ ఫ్లవర్ చర్చి క్రైస్తవులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ చల్లి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొనటం అభినందనీయం అన్నారు. ప్రతి క్రైస్తవులు ఉపవాస దీక్షలో పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా కల్లూరు గ్రామపంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరజారఘు తమ వంతు గ్రామపంచాయితీ నుండి పరికరాలను, బ్లీచింగ్‌ను అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విచారణ లిటిల్ ఫ్లవర్ స్కూల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ రెవ. ఫాదర్ లూర్దు, సహాయ గురువులు రెవ. ఫాదర్ దేవదానం, కన్యస్త్రీలు, కౌన్సిల్ మెంబర్లు, సంఘ కాపరులు, సంఘస్తులు, మరియు దళం లింగాల, కిష్టయ్య బంజర్, పేరువంచ, లోకారం, పుల్లయ్య బంజర్, రఘునాథగూడెం, కప్పలబంధం, సంధ్యాతండా గ్రామాల క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### -మూడవ సారి కూడా కేసీఆర్ సీఎం -అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ -ఖమ్మంకు ధీటుగా సత్తుపల్లి అభివృద్ధి -పథకాలు శంకుస్థాపన, ప్రారంభోత్సవంలో ఎంపి నామా, ఎమ్మెల్యే





*సత్తుపల్లి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త):*
రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రం ఉందని బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఆదివారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి ఎంపి నామా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డులలో జరిగిన సభలలో నామా మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని మున్సిపాలిటీ ఏర్పాటైన తరువాత పట్టణంలో రూ. 100 కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి సత్తుపల్లి పట్టణ రూపు రేఖలే మార్చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి ఒక తెలంగాణలోనే జరిగిందని తెలంగాణ రాకముందు రాష్ట్రం ఎలా ఉంది ? ఇప్పుడు ఎలా ఉందో అందరికీ తెలుసని నామా అన్నారు. పల్లెలు పట్టణాలతో పోటీ పడుతూ అభివృద్ధిలో దూసుకు పోతున్నాయని 19 గ్రామాలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టించిని చరిత్ర అని నామా అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలైనటువంటి —ది ముబారక్, వృద్ధాప్య, ఒంటరి పింఛన్లు, ఉచిత విద్యుత్, దళిత బంధు సీఎం రిలీఫ్ ఫండ్ తదితర ఎన్నో ప్రజాభివృద్ధి పథకాలను ముందుకు తీసుకెళ్తున్న విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని రానున్న రోజులలో కూడా మూడవ సారి కూడా కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఈ సందర్భంగా ఎంపి నామా అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్నటువంటి పై
అభివృద్ధి సంక్షేమ పథకాలు పార్లమెంట్‌లో ఇతర రాష్ట్రాలలో కూడా అమలు చేయాలని ప్రస్తావించడం కూడా జరిగిందని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించలేని నాయకులు ఇక్కడ కేసీఆర్ చేసే అభివృద్ధి పనులను కళ్లుండి కూడా చూడలేని నాయకులు పలు విమర్శలు చేస్తున్నారని, అటువంటి వారు కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవడం మంచిదని పలువురికి నామా సూచించారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంతో ధీటుగా సత్తుపల్లి పట్టణాన్ని రూ. 100 కోట్లతో అభి వృద్ధి చేసుకుంటున్నామని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ విజన్‌తో అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. పట్టణంలో నూతన పాలకవర్గం వచ్చిన దగ్గరి నుంచి నూతన మున్సిపల్ కార్యాలయం, 100 అడుగుల జాతీయ జెండా, జాతీయ చిహ్నం, పాదీఖానా, వెజ్ , నాన్ వెజ్ మార్కెట్, అంబేద్కర్ పార్కు, వైకుంఠ దామం, పట్టణంలోని 23 వార్డులలో సిసి రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వీటితో పాటుగా పట్టణంలో అర్బన్ పార్కు, పర్యాటకులకు ఉపయోగ పడే విధంగా వేశ్యకాంతల చెరువు, తామర చెరువులను సుందరంగా తీర్చి దిద్దనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఐటి మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన రూ. 30కోట్లలో పట్టణంలో అభివృద్ధి పనులకు చేయడానికి టెండర్ దశలో ఉన్నాయని, సీఎం కేసీఆర్ సూచనల మేరకు పట్టణంలో అన్ని కులాల మరియు వర్గాల వారికి కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలు చేపడతామని ఆయా కులాల వారికి ఎమ్మెల్యే సండ్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్
తోట సుజలారాణి గణేష్, కమిషనర్ కోదూరి సుజాత, మున్సిపల్ ఏఇ సురేష్, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య , ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, కౌన్సిలర్‌లు వీరపనేని రాధిక బాబి, గ్రాండ్ మౌలాలి, మేకల భవాని, మట్టా ప్రసాద్, సూరిబాబు, డి. ప్రవీణ్, దూదిపాల రాంబాబు, ఎ. విజయలక్ష్మి, షేక్. చాంద్‌పాషా, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, బిఆర్ఎస్ నాయకులు వనమా వాసు, మాధురి మధు, దొడ్డా శంకర్‌రావు, సిఐ కరుణాకర్, ఎస్ఐ రాము, తదితర కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)*
పట్టణంలోని మధిర బ్రాంచి కెనాల్ నందు కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో నీటిలో తేలియాడుతూ గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్సై రఘు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బహిర్భూమికి వెళ్ళిన అతను కాలువలో పడిపోయినట్లు అంచనా వేస్తున్నారు. మృతుడు ఎవరనే విషయాలు తెలియాల్సి ఉందని వారు తెలిపారు.






## నిరుపేద కుటుంబానికి అండగా పొంగులేటి



*కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)*
మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. మండల పరిధిలోని వాత్స్యానాయక్ తండా గ్రామంలో నిరుపేద కుటుంబం అనారోగ్యంతో బాధపడుతుండగా విషయాన్ని పొంగులేటికి తెలియపరచగా ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆదుకున్నారు. అంతే కాకుండా ఏదైనా అవసరముంటే కిమ్స్ హాస్పటల్‌కి ప్రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా కార్యదర్శి కాటేపల్లి కిరణ్‌కుమార్, లక్ష్మణ్, మట్టూరి జనార్ధన్, సీహెచ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరిగడ్డి వాములు దగ్ధం



*కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)*
కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సుమారుగా 15 ఎకరాలలో వరిగడ్డి వాములు మంటల్లో కాలి బుడిదయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన తొలికొండ సుబ్బారావు, బొంకూరు మారేశ్వరరావు, బొంకూరు కృష్ణారావులకు చెందిన వరి గడ్డి వాములు ఆదివారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు దోమతెరలు చుట్టూ ఉన్నచెత్తను ఊడ్చి దానికి నిప్పు అంటిస్తున్న క్రమంలో ఆ ప్రక్కన ఉన్న దోమ తెరలకు నిప్పు అంటుకుని దాని నుండి వరి గడ్డి వాములకు అంటుకుని పూర్తిగా దగ్ధమైనాయని అక్కడ ఉన్న స్థానికులు తెలిపారు. అందులో భాగంగా స్థానికులు సత్తుపల్లి ఫైర్ ఇంజన్ వారికి చరవాణి ద్వారా విషయం తెలుపగా ఆ సిబ్బంది వేణు వెంటనే ప్రమాద స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం గం. 6.00ల వరకు మంటలను అదుపులోకి తేవడం జరిగిందని వారు తెలిపారు. సుమారుగా ఆస్తి నష్టం లక్ష రూపాయల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. గ్రామంలోని తెలగవరం, మర్లపాడు గ్రామాల రైతులు ప్రజలు అందరూ మంటలను అదుపులోకి తీసుకురావడంలో సహకరించారు. సర్పంచ్ మోదుగు యశోద, ఉప సర్పంచ్ బండి చందన, పాలకవర్గం, ప్రముఖులు మంటలను అదుపులోకి తీసుకురావడంలో సహకరించారు.

## రిలే దీక్షలో గుండెనొప్పితో పడిపోయిన మహిళ

*కల్లూరు, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)*



కల్లూరులో రెండు పడకల ఇళ్ళ కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని 5వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలో ఆదివారం దీక్షలో కూర్చున్న కొమ్ము వెంకట నర్సమ్మ అనే మహిళ గుండెనొప్పితో స్పృహ తప్పి పడిపోయింది. దీంతో ఆమెను అంబులెన్స్‌లో పెనుబల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ శిబిరంలో పడిపోయిన మహిళకు ఏది జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రిలే నిరాహారదీక్షలు గత ఐదు రోజుల నుండి చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు సహకరించడం లేదన్నారు.

# మేడిదపల్లిలో ఆదర్శ గ్రంథాలయం ప్రారంభం





తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని మేడిదపల్లి గ్రామంలో 2021వ సంవత్సరంలో గ్రంథాలయాన్ని సర్పంచ్ బండ్ల విజయసురేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంలో ఎంపీటీసీ ఎర్ర పుష్పలత, ఉప సర్పంచ్ యిమోర ఉపేందర్‌రెడ్డిలు ఆదివారం కీలకపాత్ర పోషించారు. అనంతరం సర్పంచ్ బండ్ల విజయసురేష్ మాట్లాడుతూ... మేడిదపల్లి గ్రామానికి చెందిన సైబర్ యూత్ పాత్ర కీలకమని అన్నారు. గ్రంథాలయానికి పెయింటింగ్, బుక్స్, పర్నిచర్, ఫ్యాన్స్, లైట్స్ డొనేట్ చేశారు. అదే విధంగా పిల్లలు ఆడుకోవడానికి చిల్డ్రన్ పార్క్‌కి సంబంధించిన మెటీరియల్స్‌ని గ్రామ పంచాయితీ వారికి డొనేట్ చేశారు. సైబర్ యూత్ వివిధ రాష్ట్రాలలో, వివిధ దేశాలలో ఉద్యోగం చేస్తూనే వారి స్వంత గ్రామానికి సేవ చేయడమనేది వారి మంచి మనస్సుకు నిదర్శనమన్నారు. అలాంటి వారు ప్రతి గ్రామ పంచాయితీలో ఉండాలని, అలాగే ప్రస్తుతం పలు రకాల ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లు పడుతున్న సందర్భంగా ప్రతీ గ్రామంలో ఉద్యోగాలకి ప్రిపేర్ అవుతున్న యువతి యువకులను దృష్టిలో ఉంచుకొని దాతల సహకారంతో ప్రతీ గ్రామ పంచాయితీలో గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లో పాటు ఎంపీటీసీ, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిదులు, పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్, గ్రామపెద్దలు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: 1986-87 సంవత్సరంలో రాజేశ్వరపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుకుని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంను పురస్కరించుకుని తాము చదువుకున్న పాఠశాలలో ఒక్కచోట చేరిన ఆనాటి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమ చిన్ననాటి పాఠశాల మచ్చట్లను వారు గుర్తుచేసుకున్నారు. అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన గురువులకు పూర్వ విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడపాల రామారావు, ఇస్లావత్ బాలాజీ, సత్యనారాయణరెడ్డి, త్రిలోక్, సత్యవతి, జ్యోతి, జగదీష్, గాంధీ, భద్రయ్య, వెంకటేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ప్రముఖులు



కారేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: సింగరేణి మండలం మాణిక్యారం పంచాయతీ, గుడితండా గ్రామంలో ఆదివారం జరిగిన డిసిసిబి మాజీ డైరెక్టర్ ధారావత్ బద్దులాల్ కుమారిని వివాహ వేడుకకు మాజీ యం.పి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వైరా శాసన సభ్యులు రాములు నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పొంగులేటివధూవరులకు నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం పొంగులేటి వీరాభిమాని ముత్యాల సురేష్, పొట్టకాయలశ్రీనివాసరావులచే కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీతారామా ఎలక్ట్రానిక్ షాపునుమాజీ యం.పి ప్రారంభించి యువకులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి నిస్పృలకు లోను కాకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్,నాయకులు శ్రీను, ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు,సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి చేయూత



కారేపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సుబ్బయ్యచెరువు ఒడ్డున ఉన్న శ్రీ గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గ్రామపెద్దలు చేయూత నందించారు. గ్రామ కమిటీ సభ్యులు తిరుపతిరావుకు గ్రామ పెద్దలు పాలిక ఐలయ్య కుమారులు కొమరయ్య, లింగయ్యలు లక్ష రూపాయలు ధ్వజస్థంభం నిమిత్తం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లయ్య, రమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్యానికి, ఆనందానికి

# స్విమ్మింగ్ దోహదపడుతుంది

### విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపి, ఎమ్మెల్యే



సత్తుపల్లి, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: ఆరోగ్యానికి, ఆనందానికి స్విమ్మింగ్ ఎంతగానో దోహదపడుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు అన్నారు. ఆదివారం సత్తుపల్లిలోని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన కార్యక్రమంలో స్విమ్మింగ్‌లో ప్రావీణ్యం సాధించిన ఐదోతరగతి విద్యార్థులు సాత్విక్, జ్ఞాన్ దీప్‌లకు ఎంపి నామా, ఎమ్మెల్యే సండ్రలు బహుమతులు అందజేశారు. స్విమ్మింగ్ నిర్వాహకులు వసుపులేటి నాగేశ్వరరావు, అవినాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి, నీటి ప్రవాహంలో కొట్టు మిట్టాడుతున్న వారిని, అలాగే ఏదైనా నీటి ప్రమాద పరిస్థితులు ఎదురైనప్పుడు మనల్ని మనం కాపాడుకోవడం, ప్రమాదంలో ఉన్నవారిని రక్షించేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. అనంతరం సత్తుపల్లి ఏసిపి బి. రామానుజం మాట్లాడుతూ ఈత శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కోడూరి సుజాత, స్వచ్ఛంధ సంస్థల సమన్వయ కర్త చిత్తులూరి ప్రసాద్, వార్డు సభ్యులు గ్రాండ్ మౌలాలీ, అవరమరపు విజయ నిర్మల, గార్లపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చూసిన బండి సంజయ్‌కి మతిభ్రమించింది: సట్టు

రాజాపేట ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి మతిభ్రమించినట్లు మాట్లాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ విమర్శించారు. ఆదివారం ఆయన రాజాపేటలో మీడియాతో మాట్లాడారు. యాదాద్రి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి రూ.వేలకోట్లు కేటాయిస్తే అటిట విషయాన్ని అభినందించాల్సింది పోయి రియల్ ఎస్టేట్ కోసం చేశారని బండి సంజయ్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట టిఆర్ఎస్ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎర్రగోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి ఘన స్వాగతం పలికిన ప్రజలు



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ నివాసి ఖమ్మం నగరంలో స్థిరపడ్డ ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ నిర్వహించిన ఉప్పలమ్మ తల్లి పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజరై దొడ్డ నగేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా పూజలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ కుటుంబలను ఆత్మీయంగా పలకరించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వస్తున్నారన్న సామాచారం తెలుసుకున్న ఆయన అభిమానులు బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో హాజరై ఆయనకు స్వాగతం పలికారు. ఆయన ఎంతో ఆత్మీయంగా అందరితో పలకరిస్తూ ప్రజలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటలన డైరెక్టర్ మండల రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, కార్పొరేటర్ దొడ్డ నగేష్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, తూల్లూరి బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్, ఎంపీటీసీ గుగ్గల అంబేద్కర్ యాదవ సంఘం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, దొడ్డ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు నమిలలో సత్యసాయి భజన మండలి 46వ వార్షికోత్సవ వేడుకలు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం నమిత గ్రామంలో సత్యసాయి భజన మండలి ఏర్పాటై 45 సంవత్సరాలు పూర్తి చేసుకుని సోమవారం 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 46వ వార్షికోత్సవ వేడుకలకు అందరూ హాజరుకావాలని కోరారు. ఉదయం నుంచి రాత్రి వరకు కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు.

# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలి

**-ప్రత్యేక ప్రణాళికతో నిర్ధిష్ట లక్ష్యాలు సాధించాలి**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:*
బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ చర్యలు పాటిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, ట్రాన్స్‌పోర్టు పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత పీకే ఓసీని సందర్శించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. అనంతరం కేసీహెచ్‌పీని సందర్శించి బొగ్గు రవాణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నిర్ధిష్ట లక్ష్యాలు సాధించాలన్నారు. మణుగూరు ఏరియా 2022-23 సంవత్సరం ఉత్పత్తి లక్ష్యం 116 లక్షల టన్నులు సాధించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. బొగ్గు రవాణ త్వరగా చేయాలని, అందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గనుల వద్ద లోడైన బొగ్గు లారీలు సరైన మార్గంలో వినియోగదారులకు చేరేలా ఏరియా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియా జీఎం డి.రాంచందర్, పీకే ఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా ఇంజనీయర్ నర్సిరెడ్డి, వీరభద్రుడు, రాముడు, షబ్బీరుద్దిన్ పాల్గొన్నారు.

# భద్రాద్రి బహుబలి ...!!

**-బాడీబిల్డింగ్ పోటీల్లో భద్రాచలంకు చెందిన బండారు లోక్‌నాథ్‌కు బంగారు పథకం**



*భద్రాచలం ప్రభాతవార్త:*
భద్రాచలంకు చెందిన యువ కెరటాలు ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో తమ సత్తా చాటి మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని పతాకాస్థాయిలో నిలుపుతున్నారు. మొన్న క్రికెట్‌లో త్రిష, నేడు బాడీ బిల్డర్ పోటీలలో యువ కెరటం బంగారు లోక్‌నాథ్. గతంలోనే తన సత్తా చాటి మిస్టర్ తెలంగాణగా ఎంపికైన ఈ యువ భద్రాద్రి బహుబలి హైదరాబాదులో శనివారం ముగిసిన స్టీల్ మ్యాన్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ పోటీలో ప్రథమ స్థానం నిలిచి బంగారు పథకాన్ని సాధించి భద్రాచలంకు వన్నెతెచ్చాడు. ఇదివరకే మిస్టర్ ఇండియా పోటీలకు కూడా ఈ యువకుడు సెలెక్ట్ కావడం గమనార్హం. హైదరాబాదులో జరిగిన స్టీల్ మాన్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్‌లో ఐదు రాష్ట్రాల నుంచి దాదాపు 300 మందికిపైగా పాల్గొన్న ఈ కాంపిటీషన్‌లో భద్రాచలంకు చెందిన బంగారు లోక్‌నాథ్‌ను బంగారు పథకం వరించటం గమనార్హం. బండారు లోక్‌నాథ్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అభినందించారు.



## కస్టమర్స్ సర్వీస్ పాయింట్స్‌లలో

# కమీషన్ల దందా

**-వృద్దుల ఆసరా ఫించన్‌లను మింగేస్తున్న క్యాష్ పాయింట్లు**



*మణుగూరు క్రైమ్,ఫిబ్రవరి,26 ప్రభాతవార్త:*
పేద గిరిజనుల అమాయకత్వాన్ని ఆదాయంగా మార్చుకుంటున్నారు. కస్టమర్ సర్వీస్ పాయింట్‌ల నిర్వాహకులు. బ్రాంచ్‌లు లేని ప్రాంతాల్లో ఖాతాదారులకు బ్యాకింగ్ సేవలను చేరువ చేసేందుకు బ్యాంకులు ప్రైవేట్ కస్టమర్స్ సర్వీసు పాయింట్ ఏర్పాటు చేసింది.కానీ మణుగూరు పట్టణంలోని క్యాష్ కమీషన్ పాయింట్లు అమాయక ప్రజల,వృద్దుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని భారీగా కమీషన్లు దండుకుంటున్నారు. చిన్నచిన్న లావాదేవీల కోసం ఖాతాదారులు,ఆసరా ఫించన్ల కోసం వృద్దులు,వికలాంగులు,ఉపాధిహామీ వంటి డబ్బుల కోసం బ్యాంకుల వద్ద రోజంతా క్యూలైన్‌లో ఇబ్బందులు పడకుండా ఉండాలనే సదుద్దేశంతో బ్యాంకింగ్ సేవలు సులభతరం చేయడానికి కస్టమర్స్ సర్వీస్ పాయింట్ ఏర్పాటు చేసింది. దీనిని ఆసరాగా చేసుకున్న కొంతమంది కస్టమర్ సర్వీస్ పాయింట్ నిరా ్వహకులు అందినకాడికి కమీషన్ల పేరుతో దోచుకుంటున్నారు. బ్యాంకులకు వెళ్లకుండానే క్షణాల్లో డబ్బులు డ్రా చేసి ఇస్తాంటూ ఆసరా ఫించలపై ఆదారపడి జీవనం సాగిస్తున్న వృద్దులను,వికలాంగులను సైతం కమీషన్ల పాయింట్లు వదలడం లేదన ఆరోపనలు ఉన్నాయి. పదివేల రూపాయలు డ్రా చేస్తే వెయ్యి నుండి 15వందల వరకు కమిషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. కమిషన్ పాయింట్‌కు వచ్చిన వారి అవసరాన్ని బట్టి డబ్బులు ప్రస్తుతం లేదని అంతగా అవసరం అనుకుంటే కమిషన్ కొంచం ఎక్కువ చెల్లించాల్సి వస్తుందని కమీషన్లు దందా కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా డిపాజిట్,విత్‌డ్రా,జీరో అకౌండ్‌లకు కూడా కమిషలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే బ్యాంకుల ద్వారా స్వైపింగ్ మిషిన్లను పొందిన కొంతమంది తమ ఆర్ధిక ప్రయోజనాల కోసం స్వైపింగ్ మిషిన్లను దుర్వినియోగం చేస్తూ ఇలాంటి అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రజలను మోసం చేస్తూ అక్రమ వ్యాపారాలు, నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వం,అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భక్తి శ్రద్దలతో

# శ్రీవెంకటేశుని బ్రహోత్సవాలు

**-సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వరరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 26:*



మణుగూరు మండలం పీవీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహోత్స వాల్లో భాగంగా ఆదివారం అత్యంత భక్తి శ్రద్దలతో చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సుప్రభాతసేవ, సేవా కాలము, శాంతి మంత్ర పాఠం, సుదర్శన హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి సంస్థ డైరెక్టర్ (పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి సునీత దంపతులతోపాటు జీఎం(పీపీ) సీహెచ్ నర్సింహారావు, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌ల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీకే ఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, డాక్టర్ శేషగిరిరావు, ఏజీఎం జీ.నాగేశ్వరరావు, వి.ప్రభాకర్‌రావు, మండవ పిచ్చేశ్వరరావు, కాపా శివాజీ, మదిర సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కింగ్స్ దర్బార్ మల్టీ కజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

**సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు**

*ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ దగ్గర సబ్ స్టేషన్ ఎదురుగా మమతా రోడ్ నందు ఆదివారం ప్రొప్రైటర్లు టీవీ రాజు, జి గిరి, మహమ్మద్ ఫజల్ ఖాన్, షేక్ మూసుఫ్, ఎండి సలీంపాషా, బిఎస్ మూర్తిలు నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్స్ దర్బార్ మల్టీ కజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి సీపీఐ నాయకులు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చుచ విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ దూరపల్లి శ్వేతలు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కింగ్స్ దర్బార్ ప్రొప్రైటర్‌లు, సిబ్బంది ముఖ్య అతిథులుగా అందరికీ శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సరిపుడి రమాదేవి, సతీష్, చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, సీటీ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ ఆష్రిప్, మంత్రి పీఏ చిరుమామిళ్ళ రవికిరణ్, నాయకులు సరిపుడి గోపి, శంషుద్దీన్, పాష, కింగ్స్, దర్బార్ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కిట్‌ల పంపిణీ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*
ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆదివారం హైదరాబాదు ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పినపాక నియోజకవర్గం కార్యక్రమానికి సంబంధించినటువంటి టిడిపి కిట్లను పినపాక నియోజకవర్గం నాయకురాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాత మాధవిలత, చందా మధు, సంఘ సుబ్బారెడ్డి, కూచిపూడి బాబు, పసునూరి కృష్ణ, ధర్మరాజుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.